KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 222 పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం - 13 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba





జోడు రమేష్ కుమార్

చీఫ్ బ్యూరో

+91 99592 92159


## 14 ఏళ్ల వయసులోనే ట్రిపుల్ సెంచరీ..

## ఈ అమ్మాయి బ్యాటింగ్‌కు ఫిదా



ప్రొఫెషనల్ క్రికెట్‌లో సెంచరీ కొడితేనే తోపు బ్యాటర్లలా చూస్తారు. ఇక డబుల్ సెంచరీ కొడితే వాళ్ల కంటే గ్రేట్ ఎవరూ లేరనే రీతిలో మెచ్చుకుంటారు. అలాంటిది ట్రిపుల్ సెంచరీ కొడితే.. అది కూడా 14 ఏళ్ల వయసులోనే! ఊహించడానికే కష్టంగా ఉంది కదా? కానీ ఈ అరుదైన ఫీట్‌ను అందుకుందో బ్యాటర్. అది కూడా వన్డేల్లో కావడం మరో విశేషం.

## సంక్రాంతి పర్వదినాన గుడ్ న్యూస్..



2

రెండో వందేభారత్‌కు

రెట్టింపు కోచ్‌లు..

సికింద్రాబాద్ నుంచి

విశాఖపట్నం

ప్రయాణికులకు ఊరట

రేపటి నుంచి 16

బోగీలతో పరుగులు

## క్లోరైడ్ స్థాయిల హెచ్చుతగ్గులు

## తెలిస్తే సులువుగా రోగనిర్ధారణ



2

రక్తంలో పీహెచ్ స్థాయి సహా శరీర ద్రవాల సమతౌల్యతను కాపాడటంలో దోహదపడే క్లోరైడ్ వాంతులు, విరేచనాలు, కిడ్నీ సమస్యల లాంటి అనారోగ్యాలకు అసలు కారణాలు బయటపెట్టే పరీక్ష ఇది సాధారణంగా బ్లడ్ టెస్ట్ అనగానే మనం షుగర్, కొలెస్ట్రాల్, థైరాయిడ్ పరీక్షలే చేయించుకుంటాం. జ్వరాల సీజన్ లో అయితే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల నిర్ధారణ కోసం రక్త నమూనాలు ఇస్తాం.

## కెనడా ప్రధాని రేసు నుంచి తప్పుకున్న భారత సంతతి మహిళ అనిత



- కెనడా ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన జస్టిన్ ట్రూడో
- ప్రధాని పదవి రేసులో అనిత ఇందిరా ఆనంద్
- అనూహ్యరీతిలో పోటీ నుంచి వైదొలగిన అనిత
- ఇకపై ఎంపీగా కూడా పోటీచేయబోనని వెల్లడి

## సంక్రాంతికి తొలి అడుగు పడాలి

# సీఎం చంద్రబాబు ప్రకటన

- మనం బాగుండాలి... మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి...
- సంక్రాంతి పండుగ వేదికగా తొలి అడుగు పడాలని ఆకాంక్షిస్తూ పీ4 విధానంపై సీఎం చంద్రబాబు
- అభివృద్ధి సుపరిపాలనతో ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం.
- తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ 1 చేసేందుకు అడుగులు వేస్తున్నాం.





వివరాలు 2లో..

అమరావతి: జీరో పావర్టీ విధానంపై తన ఆలోచనలు, అభిప్రాయాలు చెబుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన తన మానస పుత్రిక వంటి పీ4 (పబ్లిక్ -ప్రైవేట్-పీపుల్-పార్టనర్ షిప్) విధానాన్ని మరోసారి ప్రస్తావించారు. ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 విధానం తోడ్పడుతుందని తెలిపారు. మనం బాగుండాలి... మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి... అప్పుడే నిజమైన పండుగ అంటూ వ్యాఖ్యానించారు. జన్మభూమి స్ఫూర్తితో పీ4 విధానంలో భాగస్వాములు అవ్వాలని రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారికి పిలుపునిచ్చారు. పీ4 అమలుకు ఈ సంక్రాంతి పండుగ వేదికగా తొలి అడుగు పడాలని ఆకాంక్షిస్తూ

## ఏపీ విద్యావ్యవస్థపై మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు..



2

- ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలు పెంపొం దించేందుకు మంత్రి లోకేశ్ కృషి
- ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ఉన్నతస్థాయికి తీసుకె ళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు
- విద్యార్థుల నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు మంత్రి లోకేశ్ ప్రత్యేక చర్యలు

కృష్ణా జిల్లా: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ పాటు పడుతున్నారని

## స్పోర్ట్స్ యూనివర్సిటీపై

# రేవంత్ కీలక ప్రకటన

- త్వరలో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి
- ప్రభుత్వం అంటే పాలకపక్షం,ప్రతిపక్షం కలిసి ఉంటాయని స్పష్టం
- యూనివర్సిటీ నడవడానికి రూ. 600 కోట్ల కార్పస్ ఫండ్ పెట్టాము.
- స్పోర్ట్స్ యూనివర్సిటీ నుంచి సౌత్ కొరియాలో 16 పతకాలు వచ్చాయి" అని సీఎం



హైదరాబాద్: త్వరలో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 35 ఏళ్ల విద్యార్థి దశ నుంచి సీఎం స్థాయి వరకు ఉన్న పెద్దలను కలవడానికి ఈ వేదిక ఉపయోగపడిందని అన్నారు. విద్యాసాగర్ రావు రాసిన ఉనిక పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్‌లో ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.

# డిప్యూటీ సీఎం పవన్ సంచలన ట్వీట్..

- అమరావతి నిర్మాణానికి సంబంధించిన వివిధ పనులకు సైతం చంద్రబాబు సర్కార్ టెండర్లు
- వైసీపీ ఐదేళ్ల పాలనకు మించి అభివృద్ధి చేసి చూపించినట్లు ఆయన చెప్పుకొచ్చారు.
- ఆరు నెలల్లోనే రూ.750 కోట్లు ఖర్చు చేసినట్లు డిప్యూటీ సీఎం పవన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఇప్పటికే రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం, పారిశ్రామిక వాడలు సహా అనేక ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో లక్షల కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులుగా వస్తున్నాయి. ఇటీవల విశాఖపట్నం వేదికగా రూ.2.08 లక్షల కోట్ల పనులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మరోవైపు అమరావతి నిర్మాణానికి సంబంధించిన వివిధ పనులకు సైతం చంద్రబాబు సర్కార్ టెండర్లు ఆహ్వానించింది. ఇక పోలవరం ప్రాజెక్టు పనులు సైతం ఊపందుకున్నాయి. కాగా, గత ఐదేళ్లపాటు వైసీపీ హయాంలో ఏపీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయింది.

## సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు వార్నింగ్

- క్రైమ్ రేట్ 23 శాతం మేర పెరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం
- ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ రెడ్డి హింసా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.
- రాష్ట్రం రావణకాష్ఠంగా మారుతోందని ఆవేదన వ్యక్తం



సిద్దిపేట, జనవరి 12: రాష్ట్రంలో దాడుల సంస్కృతి మార లేదని.. వెంటనే జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతి పాలన పెట్టడం ద్వారా తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడాలని కేంద్రానికి ఆయన సూచించారు. తెలంగాణలో మతకలహాలు సైతం పెరిగాయని.. క్రైమ్ రేట్ 23 శాతం మేర పెరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సిద్దిపేటలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీశ్ రావు విలేకర్లతో మాట్లాడారు. ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ రెడ్డి హింసా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు ప్రశ్నించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సంక్షేమంలో విఫలమైన రేవంత్ రెడ్డి.. హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదద్రిలో దాడులు చేస్తున్న వారిని పోలీసులే ప్రోత్సహిస్తున్న ట్లు కనిపిస్తుందన్నారు. హోం మంత్రి పదవిని సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారని.. మరి అలాంటి వేళ.. ఇలా హింసాత్మక ఘటనలను ప్రోత్సహిస్తే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయా? అని సందేహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నివాసాలతోపాటు బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాలపై కాంగ్రెస్ గుండాలు దాడులు చేశారని

## మంత్రుల సమీక్షలో రచ్చ... ఎమెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య తోపులాట





2లో

కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో మంత్రుల సమీక్ష

హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు

ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా అడ్డుకున్న కౌశిక్ రెడ్డి

కౌశిక్ రెడ్డిని బయటికి తీసుకెళ్లిన పోలీసులు

హైదరాబాద్ : కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మంత్రుల సమీక్ష రసాభాస అయింది.

## తిరుపతి జిల్లా తిరుచానూరులో సీఎం చంద్రబాబు పర్యటన



తిరుపతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు తిరుపతి జిల్లా తిరుచానూరులో పర్యటించారు. తిరుచానూరులో ఇంటింటికీ పైప్ లైన్ ద్వారా నేచురల్ గ్యాస్ సరఫరాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, సీఎన్ జీ వాహనాలను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంధనం విషయంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని అన్నారు. స్వచ్ఛమైన పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో ఏజీ అండ్ పి ప్రథమ్-థింక్ గ్యాస్ సరఫరా అమల్లో ఉందని తెలిపారు. పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 2014-19 మధ్యే ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చంద్రబాబు వెల్లడించారు. 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించినట్టు వివరించారు. ఇంటింటికీ గ్యాస్ సరఫరా కోసం 5 కంపెనీలను సంప్రదించామని చెప్పారు. గ్యాస్ పైప్ లైన్ ను మొదట రాయలసీమ జిల్లాలకు విస్తరిస్తామని తెలిపారు. ఏపీకి పుష్కలంగా సహజ వనరులు ఉన్నాయని, ఏపీలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ ను ఇతర రాష్ట్రాల్లో వాడుతున్నారని పేర్కొన్నారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ దిశగా ప్రపంచం అడుగులు వేస్తోందని, ఏపీ త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్ గా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ఇంటింటికీ

పైప్ లైన్ ద్వారా గ్యాస్ పథకం ప్రారంభం

మొదట రాయలసీమ జిల్లాలకు

విస్తరిస్తామని చంద్రబాబు వెల్లడి

కాలుష్య రహిత సమాజం కోసం కృషి

చేస్తున్నామని స్పష్టీకరణ

## 14 ఏళ్ల వయసులోనే ట్రిపుల్ సెంచరీ..
# ఈ అమ్మాయి బ్యాటింగ్‌కు ఫిదా

మొదటి పేజి తరువాయి

50 ఓవర్ల ఫార్మాట్‌లో టీమ్ మొత్తం కలిపి కొట్టే స్కోరును ఒంటిచేత్తో కొట్టేసిందో అమ్మాయి. మహిళా క్రికెట్‌లో సంచలనం నమోదైంది. ఇండియా విమెన్స్ యంగ్ బ్యాటర్ ఇరా జాదవ్ అద్భుతం చేసి చూపించింది. భారీ ట్రిపుల్ సెంచరీతో అదరగొట్టింది. అండర్-19 స్థాయిలో మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో ఆమె ఈ ఫీట్‌ను అందుకుంది.

### సిక్సుల వర్షం!

ముంబై తరఫున బరిలోకి దిగిన ఇరా జాదవ్.. మేఘాలయపై ఆకాశమే హద్దుగా చెలరేగింది. బంతిని కసితీరా చితకబాదింది. ఫోర్లు, సిక్సుల వర్షం కురిపించింది. 157 బంతుల్లోనే ఏకంగా 346 పరుగులు చేసింది. ఇందులో 42 బౌండరీలతో పాటు 16 భారీ సిక్సులు ఉన్నాయి. తనతో తనే పోటీపడి బిగ్ షాట్స్ బాదింది ఇరా. రీసెంట్‌గా జరిగిన విమెన్స్ ప్రీమియర్ లీగ్ ఆక్షన్‌లో ఆమెను ఎవరూ కొనుగోలు చేయలేదు. ఆ కోపంతోనో ఏమో మేఘాలయపై విధ్వంసక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది ఇరా. ఆమెతో పాటు కెప్టెన్ హుర్లే గాలా (116) భారీ సెంచరీతో అలరించింది.

### 19కే ఆలౌట్!

ఇన్నింగ్స్ చివరి వరకు నాటౌట్‌గా నిలబడింది ఇరా జాదవ్. ఆమెతో పాటు కెప్టెన్ హుర్లే గాలా కూడా రాణించడంతో ముంబై ఓవర్లన్నీ ఆడి మూడు వికెట్ల నష్టానికి 563 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం ఛేజింగ్ స్టార్ట్ చేసిన మేఘాలయ.. కేవలం 19 పరుగులకే కుప్పకూలింది. కనీసం ఫైట్ కూడా చేయకుండానే చేతులెత్తేసింది. దీంతో 544 పరుగుల భారీ తేడాతో విక్టరీ కొట్టింది ముంబై. కాగా, ట్రిపుల్ సెంచరీ కొట్టిన ఇరా జాదవ్ అరుదైన ఘనత సాధించింది. భారత విమెన్స్ క్రికెట్ హిస్టరీలో ట్రిపుల్ సెంచరీ బాదిన తొలి ప్లేయర్‌గా నిలిచింది.

## క్లోరైడ్ స్థాయిల హెచ్చుతగ్గులు
# తెలిస్తే సులువుగా రోగనిర్ధారణ

మొదటి పేజి తరువాయి

కానీ మీరెప్పుడైనా క్లోరైడ్ బ్లడ్ టెస్ట్ చేయించుకున్నారా? అదేం పరీక్ష, దానివల్ల ఏం లాభం అనుకుంటున్నారా? అయితే దీనిపై ఓ లుక్కేయండి.

### క్లోరైడ్ అంటే?

పొటాషియం, సోడియం, క్యాల్షియం లాగానే క్లోరైడ్ కూడా ఒక ఎలక్ట్రోలైట్. మన శరీరానికి అవసరమైన ఖనిజాల్లో ఇది కూడా ఒకటి. ఇది నీటిలో కరిగి ఉంటుంది. రక్తంలో పీహెచ్ స్థాయి సహా శరీర ద్రవాల సమతౌల్యతను కాపాడేందుకు దోహదపడుతుంది. రక్తపోటు, రక్త పరిమాణం తగిన స్థాయిలో ఉండేలా చూస్తుంది. మనం ఉపయోగించే సాధారణ ఉప్పు సోడియం క్లోరైడ్.. దీని నుంచే మన శరీరానికి క్లోరైడ్ లభిస్తుంటుంది.

### ఎందుకీ పరీక్ష?

రక్తంలో క్లోరైడ్ స్థాయిలను తెలుసుకోవడానికి చేసేదే క్లోరైడ్ బ్లడ్ టెస్ట్ లేదా సీరమ్ క్లోరైడ్ టెస్ట్. వాంతులు, విరేచనాలు, డీహైడ్రేషన్ తో బాధపడుతున్నప్పుడు లేదా కిడ్నీ, అడ్రినల్ గ్రంథి పనితీరు తెలుసుకోవడానికి ఈ రక్త పరీక్ష చేస్తారు. అలాగే హైబీపీ, హైపర్ హైడ్రోసిస్ (అధికంగా చెమటపట్టడం), కండరాల బలహీనత, శ్వాస సమస్యలు, నిస్సత్తువ, కండరాలు పట్టేయడం వంటి సమస్యలు ఉన్నప్పుడు కూడా క్లోరైడ్ బ్లడ్ టెస్ట్ చేయించుకోవడం అవసరం.

### రక్తంలో క్లోరైడ్ ఎంత రేంజ్ లో ఉండాలి?

పెద్దలకైతే 96 నుంచి 100 ఎంఈక్యూఎల్ (ఎంఈక్యూ అంటే.. ప్రతి లీటర్ రక్తంలో వెయ్యో వంతుకు సమానం) మధ్య... పిల్లలకైతే 95 నుంచి 108 ఎంఈక్యూఎల్ మధ్య, నవజాత శిశువులకైతే 96 నుంచి 113 ఎంఈక్యూఎల్ మధ్య క్లోరైడ్ స్థాయి ఉండాలి. ఒకవేళ క్లోరైడ్ స్థాయి అంతకన్నా తక్కువగా లేదా ఎక్కువగా ఉంటే మీరు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు అర్థం. అలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. క్లోరైడ్ హెచ్చుతగ్గులకుగల కారణాలు తెలుసుకోవడానికి డాక్టర్ మరిన్ని పరీక్షలు చేసి రోగ నిర్ధారణ చేయడంతోపాటు చికిత్స అందిస్తారు.

## మంత్రుల సమీక్షలో రచ్చ... ఎమెల్యేలు
# పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య తోపులాట

మొదటి పేజి తరువాయి

మంత్రుల సమక్షంలోనే ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ కొట్టుకోబోయారు. కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఇతర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అయితే, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభ్యంతరం చెప్పారు. సంజయ్ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ లోకి వెళ్లారు. ఇదే అంశాన్ని కౌశిక్ రెడ్డి నేటి మంత్రుల సమీక్షలో ప్రస్తావించారు. నువ్వు ఏ పార్టీ తరఫున గెలిచావు? ఆ తర్వాత ఏ పార్టీలోకి వెళ్లావు?... అసలు నీ పార్టీ ఏది? అంటూ కౌశిక్ రెడ్డి... సంజయ్ పై మండిపడ్డారు. దాంతో, ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం నెలకొంది. ఇరువురు నేతలు పరుష పదజాలంతో దూషించుకున్నారు. ఒకరినొకరు నెట్టుకునే వరకు వెళ్లింది. దాంతో అక్కడున్న నేతలు కౌశిక్ రెడ్డిని నిలువరించారు. ఈ దశలో పోలీసులు రంగప్రవేశం చేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని సమీక్ష నుంచి బయటికి తీసుకెళ్లారు.

# సంక్రాంతి పర్వదినాన గుడ్ న్యూస్..

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, జనవరి 12 : సికింద్రాబాద్ విశాఖపట్నంసికింద్రాబాద్ మార్గంలో నడుస్తున్న రెండో వందేభారత్ రైలుకు బోగీల సంఖ్యను రెట్టింపు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ప్రస్తుతం 8 బోగీలతో నడుస్తున్న వందేభారత్ (20707/20708) రైళ్లు ఈనెల 13 (సోమవారం) నుంచి 16 బోగీల కూర్పుతో పరుగులు తీయనున్నాయి. గతేడాది మార్చి 12న ప్రారంభమైన ఈ వందేభారత్‌కు 7చైర్‌కార్లు, 1 ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీ ఉండగా, తాజాగా ఆ సంఖ్య 14 చైర్‌కార్లు, 2 ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్‌లకు చేరింది. ప్రస్తుతం 530 మందితో ప్రయాణిస్తుండగా, కొత్త కూర్పుతో ఆ సంఖ్య 1,128 మందికి చేరనుంది. అయితే.. ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళుతున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు సగటున 145% ఆక్యుపెన్సీ ఉంటుండగా, విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వస్తున్న వందేభారత్‌కు 159% ఆక్యుపెన్సీ ఉండడం విశేషం.

# డిప్యూటీ సీఎం పవన్ సంచలన ట్వీట్..

మొదటి పేజి తరువాయి

అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన ఆరు నెలల కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక మైలు రాళ్లను చేరుకుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కేవలం ఆరు నెలల్లోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలతో వైసీపీ ఐదేళ్ల పాలనకు మించి అభివృద్ధి చేసి చూపించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ ఐదేళ్ల పాలనతో పోలుస్తూ తాము చేసిన పనుల వివరాలను తెలుపుతూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో గౌరవనీయులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కొన్ని మైలురాళ్లు సాధించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఏపీ పంచాయతీ రాజ్ శాఖ కింద వైసీపీ ఐదేళ్ల పాలనలో 1800 కి.మీ. మేర సీసీ రోడ్లు నిర్మిస్తే ఎన్డీయే అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే 3,750 కి.మీ. సీసీ రోడ్లు వేసినట్లు పవన్ కల్యాణ్ చెప్పారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మినీ గోకులాలు కేవలం 268 ఏర్పాటు చేస్తే, తాజాగా ఆరు నెలల్లోనే 22,500 నిర్మించినట్లు వెల్లడించారు. పీవీటీజీ ఆవాసాల కోసం వైసీపీ రూ.91 కోట్లు ఖర్చు చేస్తే, తాము కేవలం ఆరు నెలల్లోనే రూ.750 కోట్లు ఖర్చు చేసినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

## కెనడా ప్రధాని రేసు నుంచి
# తప్పుకున్న భారత సంతతి మహిళ అనిత

మొదటి పేజి తరువాయి




హైదరాబాద్: కెనడా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ప్రధాని పదవి రేసు నుంచి తప్పుకుంటున్నట్లు భారత సంతతి మహిళా నేత, ప్రస్తుత రవాణా శాఖ మంత్రి అనిత ఇందిరా ఆనంద్ ప్రకటించారు. ఇటీవల ప్రధాని పదవి నుంచి తప్పుకుంటున్నట్టు జస్టిన్ ట్రూడో ప్రకటించిన సంగతి తెలిసిందే. దాంతో తదుపరి ప్రధాని రేసులో అనిత కూడా ఉన్నారు. పీఎం రేసులో తుది ఐదు మంది నేతల్లో ఆమె ఒకరు. ఇప్పుడు అనూహ్య రీతిలో ఆమె రేసు నుంచి వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాదు, మళ్లీ ఎంపీగా పోటీ చేయనని సంచలన ప్రకటన చేశారు. భవిష్యత్తులో విద్యారంగంలో సేవలు అందించాలని కోరుకుంటున్నానని అనిత తెలిపారు. తదుపరి ఎన్నికలు జరిగే వరకు పదవీ బాధ్యతల్లో కొనసాగుతానని వెల్లడించారు. 57 ఏళ్ల అనిత ఆనంద్ తమిళ, పంజాబీ మూలాలున్న వ్యక్తి. ఆమె తండ్రి తమిళనాడుకు చెందిన డాక్టర్, తల్లి పంజాబ్ కు చెందిన మహిళ. అనిత 2019లో కెనడాలోని ఓక్ విల్లే పార్లమెంటు స్థానం నుంచి గెలుపొందారు. ట్రూడో క్యాబినెట్ లో తొలుత ప్రజా సేవల మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రవాణా మంత్రిగా బాధ్యతలు అందుకున్నారు.

# స్పోర్ట్స్ యూనివర్సిటీపై రేవంత్ కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి



నేడు యూనివర్సిటీలు ఉనికి కోల్పోయే విధంగా ఉన్నాయన్నారు. తాను సీఎం అయ్యాక యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్లను నియమించామని తెలిపారు. త్వరలో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు కారణమని అన్నారు. విద్యార్థి దశలో చైతన్యం లేకపోవడంతోనే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయన్నారు. విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంత పరమైన రాజకీయాలు లోపించాయని అన్నారు. విద్యార్థి రాజకీయాలను తెలంగాణలో ప్రోత్సహించాలన్నారు. విద్యార్థి రాజకీయాలు లేకపోతే చైతన్యం కోల్పోతామని చెప్పారు. అసెంబ్లీలో సీఎంకు ఎంత సమయం మైక్ ఇస్తారో ప్రధాన ప్రతిపక్ష నేతకు అంతే సమయం మైక్ ఇస్తారని తెలిపారు. ప్రభుత్వం అంటే పాలకపక్షం,ప్రతిపక్షం కలిసి ఉంటాయని స్పష్టం చేశారు. ఉమ్మడి ఏపీలో బీజేపీ ప్రాతినిధ్యం చాలా తక్కువ కానీ బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విషయాలు లేవనెత్తారని గుర్తుచేశారు. కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడేవారని అన్నారు. అసెంబ్లీ వాయిదా పడితే పాలక పక్షం, ప్రతిపక్షం చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకునే వాళ్లమన్నారు. తాను సీఎం అయ్యాక 13 నెలల్లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలనుసభలో నుంచి బహిష్కరించలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యాక ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు కట్టారన్నారు.ఎన్నికలప్పుడే రాజకీయాలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తానని స్పష్టం చేశారు. తనకు ఎలాంటి భేషజాలు లేవని చెప్పారు.హైదరాబాద్ విశ్వనగరంలా మారాలంటే రీజినల్ రింగ్ రోడ్డు కావాలని చెప్పారు. హైదరాబాద్‌కు రీజినల్ రింగ్ రైల్ కావాలని మోదీనిఅడిగానని గుర్తుచేశారు. ఆటో మొబైల్ ఇండ్రస్ట్రీని తెలంగాణకు తీసుకు రావాలని తాము అనుకుంటున్నామన్నారు. "తెలంగాణ ప్రపంచంతో పోటీ పడాలి. తెలంగాణకు ఏపీ,అమరావతితో పోటీ కాదు. తమిళనాడు,కర్ణాటకలో మెట్రో రైలుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. తెలంగాణకు మెట్రో అనుమతులు కేంద్రం ఇవ్వాలి. సమస్య వస్తే తమిళనాడులో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒక్కటి అవుతాయి. తెలంగాణలో అదే సంప్రదాయం ఉండాలి. తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. యూనివర్సిటీ నడవడానికి రూ. 600 కోట్ల కార్పస్ ఫండ్ పెట్టాము. సి.ఎస్.ఆర్ ఫండ్స్ తో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం చేస్తున్నాం. సౌత్ కొరియాకు 33 ఒలింపిక్ పతకాలు వచ్చాయి. స్పోర్ట్స్ యూనివర్సిటీ నుంచి సౌత్ కొరియాలో 16 పతకాలు వచ్చాయి" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు వార్నింగ్

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా హరీష్ రావు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం.. ఈ దాడులను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందని అభిప్రాయపడ్డారు. రాగద్వేషాలకు అతీతంగా పాలిస్తానని ప్రమాణం చేసి.. అందుకు విరుద్ధంగా పాలన సాగిస్తున్నారంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై హరీష్ రావు ఈ సందర్భంగా నిప్పులు చెరిగారు. ఇక కాంగ్రెస్ పార్టీ గుండాలు బరితెగించి దాడులు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం కంటే రాజకీయ ప్రయోజనాలే రేవంత్ రెడ్డికి ముఖ్యమయ్యాయన్నారు. రాష్ట్రం రావణకాష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఓపికను బలహీనంగా తీసుకోవద్దంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. ప్రశ్నిస్తే దాడులు చేయడం మంచిది కాదంటూ సీఎం రేవంత్‌కి హితవు పలికారు. ప్రజాస్వామ్య సూత్రాలను విస్మరించి.. విపక్ష నేతల అరెస్టు కోసమే పోలీసుల్ని వినియోగిస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి చర్యలను ఆయన తప్పు పట్టారు.

ప్రయాణికులకు మళ్లీ గుడ్ న్యూస్ చెప్పిన దక్షిణ మధ్య రైల్వే

రైతులను ఈ ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు. అలాంటి ఈ ప్రభుత్వం సిగ్గు లేకుండా రైతులను సంక్రాంతి సంబరాలు చేసుకోమంటున్నారని ఎద్దేవా చేశారు. గ్రామాలకు వస్తే రైతులు నిలదీస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకుందా? అని ప్రశ్నించారు. దీనిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా హరీష్‌రావు సవాల్ విసిరారు.

వేరే వారికి పుట్టిన బిడ్డ.. తన బిడ్డగా చెప్పుకొంటుంది

ఏటా ఎకరానికి రూ. 9 వేలు చొప్పున ఈ రైతులను ప్రభుత్వం మంచుతోందని గుర్తు చేశారు. వానాకాలం గుండు సున్నా.. యాసంగికి తట్టి వేస్తున్నారన్నారు. ఊళ్లలోకి వస్తే.. ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాల్సిందేనంటూ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ఈ సందర్భంగా ప్రజలకు హరీష్ రావు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. ఏడాదికి మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలన్న ఇదే రేవంత్ రెడ్డి.. ప్రస్తుతం ఒక్క పంటకు కూడా సరిగ్గా ఈ పథకాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు.

నారా వారి పల్లెకు సీఎం చంద్రబాబు.. అయితే

అలాగే కౌలు రైతులకు సైతం ఇవ్వడం లేదని.. కానీ ఎన్నికలకు ముందు నోరు పెంచి మరి అరిచారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన మండిపడ్డారు. రూ.15 వేలు ఇస్తానని రూ.9 వేలు ఎగ్గొట్టి... కేవలం రూ.6 వేలు మాత్రమే వారికి ఇస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉంటే.. కేవలం పది లక్షల మందికి మాత్రమే ఉపాధి అంటున్నారని విమర్శించారు. ఉపాధిలో 90 లక్షల మందికి ఎగ్గొట్టే ప్రయత్నాన్ని ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఒక ఎకరం భూమి ఉన్న వారిని సైతం రైతులుగా గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. భూమి ఉన్నోళ్లకు నష్టం.. భూమి లేనోళ్ళకు లాభం కలిగించేలా ఈ సర్కారు చర్యలు ఉన్నాయని ఆయన వ్యంగ్యగా అన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా మట్టి పనికి వెళ్లే వారికి నష్టం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపాదనలు చేసేటప్పుడు కనీస సోయి కూడా లేకుండా పోయిందన్నారు. మెడ మీద తలకాయ ఉన్నోళ్ళు ఇట్లా చేస్తారా..? అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. మట్టి పనికి పొయెటోల్లంతా కూలీలే.. వారందరికీ వ్యవసాయ కూలీగా గుర్తించి.. వారికి సైతం రైతు భరోసా ఇవ్వాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీష్ రావు డిమాండ్ చేశారు. నాడు ఎన్నికల ప్రచారంలో కనబడ్డ దేవుళ్లందరి మీద ఒట్టు పెట్టి రైతు రుణ మాఫీ అన్నారని.. ఏడాది గడిచినా ఇంత వరకు రైతు రుణ మాఫీ మాత్రం చేయలేదన్నారు. బుకాయింపులు మాని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చెయ్యాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. గుండాలతో కొట్టించుడో.. చిల్లరగాళ్లతో తిట్టించుడు మానండంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన హితవు పలికారు. అడుగడుగునా దగా.. రైతుల్ని సైతం నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏపీ విద్యావ్యవస్థపై మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు..

మొదటి పేజి తరువాయి



మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించేందుకు మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని కొల్లు చెప్పారు. పమిడిముక్కల మండలం తాడింకి జిల్లా పరిషత్ పాఠశాల శతాబ్ది వేడుకల్లో ఎంపీ వల్లభనేని బాలశౌరి ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, బోడె ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థులు, స్థానికులు పెద్దఎత్తున హాజరయ్యారు. తాడింకి పాఠశాల శతాబ్ది వేడుకలు పండగ వాతావరణంలో నిర్వహించడం, అందులో తానూ భాగం కావడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. పెద్దలు యలమంచిలి శివాజీ.. బ్రిటిష్ కాలంలోనే పది ఎకరాల భూమిని ఇవ్వడంతో పాఠశాల ఏర్పాటు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. యలమంచిలి శివాజీ త్యాగం వల్లే లక్షలాది మందికి ఈ పాఠశాల ద్వారా విద్యాబుద్ధులు నేర్పించగలిగినట్లు మంత్రి చెప్పుకొచ్చారు. వందేళ్ల పాఠశాల పండగకు పూర్వ విద్యార్థులందరూ రావడం శుభపరిణామం అని, వారందరినీ అభినందిస్తున్నట్లు రవీంద్ర చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ స్కూళ్ల భూములు దోచేయడానికే జగన్ ప్రభుత్వం పాఠశాలల విలీన ప్రక్రియ తీసుకొచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏపీ విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తున్నట్లు మంత్రి రవీంద్ర చెప్పుకొచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు మంత్రి కొల్లు చెప్పారు. ఇందు కోసం విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు మంత్రి లోకేశ్ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు పోటీగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు కొల్లు తెలిపారు. దీంతో వారిలో నైపుణ్యాలు పెరిగి ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా తయారవుతారని చెప్పారు. ఇందుకు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. మరోవైపు ఎంసెట్‌కు సైతం ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు రావడమే రాష్ట్రంలో మంచి ప్రభుత్వం నడుస్తుందనడానికి ఉదాహరణ అని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి మాట్లాడుతూ.. కృష్ణా జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా పంగడ నిర్వహించుకోవాలని చెప్పారు. అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి వెలుగు నింపాలని దేవుణ్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. తాడింకి పాఠశాల వందేళ్లు పూర్తి చేసుకోవడంతో జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం లేదా సీఎస్సార్ నిధులతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీ బాలశౌరి హామీ ఇచ్చారు.

## సంక్రాంతికి తొలి అడుగు పడాలి
# సీఎం చంద్రబాబు ప్రకటన

మొదటి పేజి తరువాయి



పీ4 విధానంపై సీఎం చంద్రబాబు నేడు ప్రకటన చేశారు. ఈ క్రమంలో ప్రజలనుంచి సూచనలు, సలహాలు, అనుభవాలు స్వీకరిస్తామని తెలిపారు.

ప్రతి ఒక్కరి సంకల్పంతో జీరో పావర్టీ- 4 విధానం

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి, తెలుగు రాష్ట్రాల ప్రజలకు, దేశవిదేశాల నుంచి జన్మభూమికి వచ్చి బంధుమిత్రులతో సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న వారందరికీ శుభాకాంక్షలు. ఉన్నతమైన మన సంస్కృతీ సాంప్రదాయాలు వర్ధిల్లాలి. ప్రతి ఇంట్లో పండుగ శోభ వికసించాలి. ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనతో ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం. పది సూత్రాలతో స్వర్ణాంధ్ర - 2047 విజన్ ను ఆవిష్కరించాం. ఇందులోని పది సూత్రాల ద్వారా తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ 1 చేసేందుకు అడుగులు వేస్తున్నాం. వీటిలో ప్రథమ సూత్రం జీరో పావర్టీ. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్దేశించిందే 4 విధానం (పబ్లిక్ -ప్రైవేటు- పీపుల్- పార్టనర్ షిప్). ఉమ్మడి రాష్టంలో 1995లో అమలు చేసిన సంస్కరణలు, తెచ్చిన పాలసీలతో కోట్లాది మంది ప్రజల జీవితాలు మారాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా నాడు తీసుకువచ్చిన 3 (పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్ షిప్) విధానంతో ఉపాధి, సంపద సృష్టి జరిగింది. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు సైతం నాటి అవకాశాలతో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అనేక వర్గాల వారు దేశ, విదేశాల్లో మంచి స్థానాలకు చేరుకున్నారు. గ్లోబల్ సిటిజన్స్ గా వెళ్లి...నేడు గ్లోబల్ లీడర్స్ అవుతున్నారు. అత్యధిక తలసరి ఆదాయం సాధించి తెలుగు ప్రజల సత్తా చాటుతున్నారు. నాటి సంస్కరణ ఫలాలు అన్ని వర్గాలకు చేర్చాల్సిన బాధ్యత ఉంది. ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం నేటికీ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలోనే ఉన్నారు. విద్య, వైద్యం, పౌష్టికాహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని పరిస్థితిలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితిని మార్చేందుకు, సమాజాన్ని శక్తివంతంగా చేసేందుకు పీ4 విధానాన్ని ప్రతిపాదించి నేడు విధాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్నాను. తమ శక్తి యుక్తులతో, ప్రభుత్వ పాలసీతో సమాజంలో అత్యున్నత స్థానాలకు చేరుకున్న 10 శాతం మంది ప్రజలు...అట్టడుగున ఉన్న 20 శాతం మంది ప్రజలకు చేయూతనిచ్చి పైకి తేవాలని కోరుతున్నాను. పేద వర్గాల చదువులకు, ఉపాధి అవకాశాలకు, నైపుణ్యం పెంచేందుకు ఒక పద్ధతి ప్రకారం చేయూతనిస్తే వారి కుటుంబాలు నిలబడతాయి. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అవసరమైన నాలెడ్జ్, సాంకేతికతను అందించి మార్గ నిర్దేశనం చేసి వారి జీవితాల్లో వెలుగులు తేవచ్చు. ఎవరు ఎక్కడ స్థిరపడినా వారి మాతృ భూమిలో ఒక వ్యక్తికో, ఒక కుటుంబానికో, ఒక సమూహానికో, ఒక గ్రామానికో, ఒక ప్రాంతానికో చేయూతను అందించి వారి జీవన ప్రమాణాలు పెంచవచ్చు. సమాజంలో తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకుని ఆయా రంగాల్లో అగ్రస్థానాల్లో ఉన్నారు. అలాంటి వాళ్లు సమాజానికి తమవంతు తిరిగి ఇచ్చేందుకు ఆలోచనలు అమలు చేయాలి. ఉన్నత స్థానాల్లో ఉన్న వాళ్లు, ఎన్ఆర్ఐలు తమకు తెలిసిన పేదలకు మెంటర్‌గా ఉండడం, అవకాశాలు కల్పించడం, అండగా ఉండడం ద్వారా సమాజంలో పెనుమార్పులు తీసుకురావచ్చు. నాడు జన్మభూమి స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలు గ్రామాల్లో అద్భుత ఫలితాలను ఇచ్చాయి. నాడు ఇచ్చిన పిలుపుతో ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి అనేక గ్రామాల రూపురేఖలు మార్చారు. నేడు అదే స్ఫూర్తితో అట్టడుగున ఉన్న పేదలకు అవకాశాలు కల్పించి వారిని పైకి తెచ్చేందుకు ముందుకు రావాలని పిలుపునిస్తున్నాను. పేదరికం లేని సమాజం మా నినాదం, మా విధానం. ప్రగతికి ప్రతిబంధకంగా ఉన్న పేదరికాన్ని రూపుమాపడం మా లక్ష్యం. ప్రభుత్వం చేసే కార్యక్రమాలతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు అయితే ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. రాష్ట్ర ప్రజలతో పాటు పండుగకు సొంత ఊళ్లకు వచ్చిన ప్రతి ఒక్కరు దీనిపై చర్చించాలని కోరుతున్నాను. పొరుగువారికి సాయం చేయడం ద్వారా మీరు సాధించిన విజయానికి సార్థకత చేకూరుతుంది. పీ4 విధానంపై ప్రతి ఒక్కరి సలహాలు, అనుభవాలు, ఆలోచనలు, సూచనలు తీసుకునేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని కోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్ తీసుకువచ్చి 30 రోజుల పాటు ప్రతి ఒక్కరి ఆలోచనలు స్వీకరిస్తాం. ప్రజల భాగస్వామ్యంతో జీరో పావర్టీ లక్ష్యాన్ని చేరుకుందాం. తెలుగు జాతిని నెంబర్ 1 చేసే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై కలిసి రావాలని ప్రజలను వినమ్రంగా కోరుతున్నాను. పేదల జీవితాలు మార్చే కార్యక్రమంలో నేను సైతం అని ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా సంక్రాంతి రోజున సంకల్పం తీసుకోవాలని కోరుతున్నాను. తద్వారా ఆరోగ్య, ఆనంద, అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌ను సాధిద్దాం... అంటూ చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక



# తులసి రెడ్డిని కలిసిన శైలజా నాథ్.



వేంపల్లి (కదిలించే వార్త) జనవరి 12: మాజీ ఏపీసీసీ అధ్యక్షులు,మాజీ మంత్రి వర్యులు సాకే శైలజానాథ్ ఆదివారం వేంపల్లి లో మాజీ రాజ్య సభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు అనంతపురం నుంచి కడప మీదుగా నెల్లూరుకు పోతూ మార్గమధ్యం లో శైలజానాథ్ తులసి రెడ్డిని కలిశారు తులసి రెడ్డి శైలజానాథ్ ను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు ధ్రువకుమార్ రెడ్డి,రామకృష్ణ, ఉత్తన్న,అనిల్ కుమార్ రెడ్డి,బద్రీనాథ్ నాగరాజు,మహబూబ్ బాషా,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 12: వేంపల్లె నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు (సోమవారం) శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు.ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణాచార్యుల నేతృత్వంలో భక్తుల సహకారంతో 13న భోగి రోజున సాయంత్రం 4 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రోడ్లపైకి మురుగునీరు రాకుండా చూడాలి



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 12: వేంపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న సిమెంటు రోడ్లపైకి మురుగునీరు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. ఆదివారం స్థానిక ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణి గోపాల్ రెడ్డి లతో కలిసి ప్రజలు సిమెంట్ రోడ్లపై పారుతున్న మురుగు నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ రోజు ఇలా మురుగునీరు రోడ్లపై పారుతుంటే ఎలా తొక్కుకుంటూ ఇళ్లలోకి వెళ్లాలా అని ప్రశ్నించారు. డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారాలు తీయక పోవడంతో అవి పేరుకు పోయి మురుగు నీరంతా రోడ్లపైకి వస్తుందని అన్నారు.మురుగునీరు రోడ్లపైకి రావడంతో దుర్గంధం వెదజల్లుతోందని చెప్పారు. అసలే గత వారం రోజులుగా వాతావరణం లో మార్పులు చోటు చేసుకోవడంతో వృద్ధులు, చిన్నపిల్లలు జ్వరాలు, దగ్గు, జలుబులతో అల్లాడుతున్నారని దీనికి తోడు మురుగు నీరు అంతా రోడ్లపై ప్రవహించడంతో మరింత అనారోగ్య పాలవుతామని తెలిపారు.పంచాయతీ కార్యాలయంలో చాలాసార్లు ఫిర్యాదు చేసిన పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాకుండా వీధుల్లోని రోజువారి చెత్తా చెదారాలు కూడా సక్రమంగా తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. వేంపల్లి పంచాయతీ పరిధిలో అన్ని వీధులు ఇదే పరిస్థితి ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు ఆయనా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

# స్వామి వివేకానంద ఆశయాలతో యువత ముందుకు సాగాలి



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 12: స్వామి వివేకానంద ఆశయాలను గౌరవిస్తూ ప్రతి యువకుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని వేంపల్లె ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఉపాధ్యక్షుడు రాయవరం ద్వారకానాథ్ పేర్కొన్నారు.ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన కార్యాలయంలో అవోపా ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద తన బోధనాలతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది యువకులను ప్రేరేపించారన్నారు. భారతదేశ ఆధ్యాత్మికథ ఆధారిత సంస్కృతి మరియు బలమైన చరిత్రపై అతని ప్రసిద్ధి ప్రసంగం అమెరికన్ల మరియు మేధావి వర్గం నుండి ప్రశంసలు అందుకున్నారన్నారని తెలిపారు. ఆయనకు సైన్సు మరియు వేదాంతలలో అపారమైన జ్ఞానం తో పాటు మానవ జంతు జీవితం పట్ల సానుభూతి ఉండేదన్నారు. వివేకానంద ఏ విధమైన మూఢనమ్మకాలకు పూర్తి వ్యతిరేకుడిగా ఉండేవాడని తెలిపారు.అనంతరం శ్రీరామ్ రఘునాథ్ సహకరంతో ప్రభుత్వాస్పత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అవోపా,అవోపా మహిళా విభాగ్ సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యేచల్లా ధర్మారెడ్డి పరామర్శ



ఆత్మకూర్ (కదిలించే వార్త) జనవరి 12: హనుమకొండ జిల్లా పరకాల నియోజక వర్గంలోని ఆత్మకూరు మండలం పెంచికలపెట, ఆత్మకూరు గ్రామాలలో ఇటీవల మృతిచెందిన బిఆర్ఎస్ నాయకులు జిల్లపెల్లి అచ్చాలు, బాషబోయిన రవి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. చనిపోయిన బిఆర్ఎస్ నాయకులు అచ్చాలు, రవి కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇనుప కండలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువతే ఈ దేశానికి అవసరం

## - గాజుల నిరంజన్ బిజెపి పట్టణ అధ్యక్షుడు



పరకాల (కదిలించే వార్త) జనవరి 12: దేశ ఖ్యాతిని నాలుగు దిశల చాటి చెప్పిన స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలోని స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి జయంతి లాల్. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, బిజెపి నాయకులు మార్తా బిక్షపతి, కుక్కల విజయకుమార్, మారేడుగొండ భాస్కరాచారి, సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, మిడిదొడ్డి నరేష్, దుబాసి కృష్ణ ప్రసాద్, ఆర్ పి సంగీత, గునిగంటి రఘుపతి, బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగరావు, దాసరి వెంకటేశ్వర్లు, ముత్యాల దేవేందర్, బీరం రాజిరెడ్డి, సంఘ నరేష్, చంద్రిక అశోక్, పల్లెబోయిన భద్రయ్య, తాడిశెట్టి రజినీకాంత్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి సంఘం ప్రెసిడెంట్ గా ఎన్నికైన వెంకటరమణకు అభినందనలు



చిలమత్తురు (కదిలించే వార్త) జనవరి 12: ఈ రోజునా హిందూపురం టౌన్ వాల్మీకి సంఘం ప్రెసిడెంట్ గాపెద్దలు వెంకటరమణను నూతనంగా హిందూపురం వాల్మీకి సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సత్య సాయి జిల్లా వాల్మీకి రిజర్వేషన్ సమితి అధ్యక్షుడు చిలమత్తూరు బోయ జయచంద్ర.వెంకట్రామప్ప,పూలమాలవేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మరియు బోయ జయచంద్ర ఒక్క ప్రకటనలో మాట్లాడుతూ మన ఎస్టీ పోరాటం కోసం నిరంతరం పోరాడాలని కోరుతూ ఓ ప్రకటనలో తెలిపారు జై వాల్మీకి జై జై వాల్మీకి వాల్మీకి ఐక్యత వర్ధిల్లాలి

# రోడ్డు ప్రమాదాల కట్టడి కోసం జల్లిపల్లి టోల్ గేట్ వద్ద ప్రతీరోజూ “ఫేస్ వాష్ అండ్ గో “

## అన్నిరకాల వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిన పోలీసులు




అనంతపురం (కదిలించే వార్త) జనవరి 12: జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు కూడేరు మండలం జల్లిపల్లి టోల్ గేట్ వద్ద పోలీసులు రోడ్డు ప్రమాదాల కట్టడి కోసం ప్రతీరోజూ ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహించారు. కూడేరు యు.పి.ఎస్ సి.ఐ రాజు పర్యవేక్షణలో పోలీసులు జల్లిపల్లి టోల్ గేట్ వద్ద అర్ధరాత్రి నుండీ తెల్లవారుజాము వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టోల్ గేట్ గుండా వెళ్తున్న వాహనాల డ్రైవర్లకు అర్ధరాత్రి దాటాక ఆపి ముఖం నీటితో కడిగించి జాగ్రత్తగా వెళ్లాలనీ సూచించి పంపారు. ఇలా.. తెల్లవారుజామున వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.

# అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

## పల్లెనిద్ర కార్యక్రమాలలో ఆయా పోలీసులు

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో పోలీసుల పల్లెనిద్రలు

## గ్రామాల్లోని తాజా సమస్యలపై దృష్టి.పరిష్కారానికి కృషి



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 12: జిల్లా ఎస్పీ.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలు/ కాలనీలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడి తాజా సమస్యలపై ఆరా తీశారు. సమస్యలు తీవ్రం కాకుండా ప్రారంభ దశలోనే పరిష్కారానికి కృషి చేస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని. ఎవరైనా





గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మత్తు పదార్థాల అనర్థాలు సైబర్ మోసాలు గురించి అవగాహన చేశారు. డిజిటల్ అరెస్టు, లోన్ యాప్ ఫ్రాడ్స్, ఏపికె ఫైల్స్ ఫ్రాడ్స్ , తదితర మోసాలు గురించి వివరించారు. డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని.అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని ప్రజలకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కలిగించారు.

# వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి గా ఎన్నికైనా

## సాకం నిలవర్దన్ రెడ్డి



పులివెందుల(కదిలించే వార్త) జనవరి 12: వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి గా సాకం నిలవర్దన్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు ఆయనకు వైసిపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం గ్రామానికి చెందిన సాకం నీలవర్ధన్ రెడ్డి వైసిపి లో కీలక నాయకుడిగా వ్యవహరిస్తూ గతంలో వైసిపి సోషల్ మీడియా సింహాద్రిపురం మండల ఇన్చార్జిగా నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ గా ఉన్నారు.గతంలో 2019 ,2024 ఎన్నికల్లో కీలకంగా పనిచేసిన నీలవర్ధన్ రెడ్డి. వైసిపి అధిష్టానం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి కి, నియోజవర్గ ఇన్చార్జి వైయస్ భాస్కర్ రెడ్డి కి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి కి, సింహాద్రి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి కి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# యువత స్వామి వివేకానందుని ఆదర్శ మార్గంలో పయనించాలి

## ట్రాఫిక్ సీఐ హాజీ వల్లి

## గెలుపు ఓటములను స్నేహ పూర్వకంగా స్వాగతించాలి ఎస్.సి.ఎస్.ఆర్



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 12: పులివెందుల పట్టణం లోని వైయస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ లో స్వామి వివేకానంద జయంతి మరియు సంక్రాంతి సంబరాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్ర, ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ల సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలోట్రాఫిక్ సీఐ హాజీ వల్లి,సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా స్వామి వివేకానందుని చిత్ర పటానికి పూల మాలలు ఘనంగా నివాళు లార్పించి వాలీబాల్ పోటీలు ప్రారంభించారు.

# ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు 10000 ఆర్థిక సాయం



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 12: పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు కల్లూరు ఆంజనేయులు రెడ్డి ఎక్స్ ఆర్మీ రామిరెడ్డిపల్లి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు .ఈ సందర్భంగా కల్లూరు ఆంజనేయులు రెడ్డి కి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఎద్దుల మారుతి మోహన్ రెడ్డి మరియు రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ గోకులాలని ప్రారంభించిన హెచ్ఎల్సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ,



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 12: పులివెందుల మండలంలోని యర్రిపల్లె గ్రామంలో రెండు మినీ గోకులాలని హెచ్ఎల్సి చైర్మన్ శ్రీమారెడ్డి జోగిరెడ్డి , పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాగంగా ఎమ్ పి డి ఓ మరియు టి డి పి గ్రామనాయకులు జనార్దన్ రెడ్డి, కులశేఖర్ రెడ్డి, తాడితలు పాల్గోనడం జరిగింది ఈ గోకులానికి గ్రామ రైతులు 10 శాతం అంటే 23000 రూపాయలు మరియూ ప్రభుత్వం తరుపున మిగిలింది కేటాయించడం జరిగింది. కావున అన్నీ గ్రామప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గురిజాల గ్రామం లో గోకులం ప్రారంభించిన బీటెక్ రవి




సింహాద్రిపురం (కదిలించే వార్త) జనవరి 12: పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలంలోని మల్లేల గ్రామం లో గోకులలను ప్రారంభించడం జరిగింది. సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ సంపద సృష్టి విధానంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ముందుచూపుతో పనిచేస్తున్నారని, నిత్యం ప్రజలకోసం ఆలోచించే అటువంటి వ్యక్తి రాష్ట్రానికి నాయకుడు కావడం నిజంగా ఏపీకి వరం. కూటమి ప్రభుత్వం రైతులకోసం నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించడం శుభ పరిణామమని,తాజాగా ప్రారంభించిన గోకులం షెడ్లు, కోళ్ల పెంపకం కోసం కోళ్ళ ఫారాలు నిర్మించడం జరిగిందని, స్థానిక రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలి. రైతులు వ్యవసాయంలో వినూత్న విధానాలు అవలంభించాలి, నానాటికీ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సాగు చేపట్టాలని, తద్వారా అన్నదాతల ఆదాయం పెరుగుతుందన్నారు. కేవలం భూమినే నమ్ముకోకుండా, గేదెలు.. మేకలు.. కోళ్ల పెంపకం లాంటివి చేపట్టాలని, వాటికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై రుణాలు ఇస్తుంది. ఇటువంటి వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయార్జన దిశగా ఆలోచించాలి. గత ప్రభుత్వం ధాన్యం సేకరణలో కూడా అవినీతికి పాల్పడిందని, కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిపి, రైతులకు సకాలంలో డబ్బు చెల్లిస్తుంది. ప్రతి కుటుంబం ఆదాయం పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర హై లెవెల్ కెనాల్ డిస్ట్రిబ్యూషన్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి , వేంపల్లి మండల పరిశీలకులు అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి , అధికారులు మరియు టీడీపీ నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల (కదిలించే వార్త) జనవరి 12: హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 19వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్ ను మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి హన్మకొండలోని వారి నివాసంలో ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ 19వ డివిజన్ అధ్యక్షుడు బొట్ల నరేష్, 18వ డివిజన్ అధ్యక్షుడు ఏకు రఘుపతి, నాయకులు ఏకు కార్తిక్, ఏకు నవీన్, విక్రమ్, రిషి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు.

వరంగల్ (కదిలించే వార్త) జనవరి 12: ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఐనవోలు మల్లికార్జున స్వామి- 2025 బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు, రాష్ట్ర టేస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు తొలుత ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో వేద మంత్రాల నడుమ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే, చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులకు స్వామి వారి కండువా కప్పి వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐనవోలు మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకుని ఉత్సవాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సహకారంతో బ్రహ్మోత్సవాలకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ ఉత్సవాలు సాఫీగా సాగేలా ముందుకు వెళ్తున్నా మన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ ఈవో కార్యాలయం నందు ఉత్సవ కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి ఉత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలకు వివరించి ఉత్సవాలు సాఫీగా సాగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్ , ధర్మకర్తలు, ఆలయ ఈవో నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడువెంకటయ్య మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఉద్యోగ అవకాశాలు సులువు ఎస్ ఐ నారాయణ

## వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం





పులివెందుల (కదిలించే వార్త) జనవరి 12: పులివెందుల పట్టణం లోని వైయస్ ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ లో సంక్రాంతి సంబరాలలో భాగంగా జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్రం, ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ వారి సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ పోటీలకు 16 టీమ్ లు ఉత్సాహం గా పాల్గొని పోటాపోటీగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు గా ఫ్రాన్సిస్, సురేంద్ర, చిన్న లు వ్యవహరించి ఎర్రబల్లి హరిజన వాడ వేణు వండర్స్ టీమ్ విన్నర్ గాను , సింహాద్రిపురం పాలిటెక్నికల్ కళాశాల టీమ్ రన్నర్స్ గాను విజేతలు గా ప్రకటించారు. ఈ విజేతలకు బహుమతులు ప్రధానం చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ ఐ నారాయణ, ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత చంద్రశేఖర్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా విన్నర్ లకు 3,116 రూపాయలు నగదు తోపాటు మెమెంటో, మెడల్స్ అలాగే రన్నర్ లకు 2116 రూపాయలతో పాటు మెమెంటో, మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి దాత గా వచ్చిన చంద్రశేఖర్ రెడ్డి ని ఎస్ ఐ నారాయణ,కార్యక్రమం నిర్వాహకులు, న్యాయ నిర్ణేతలు శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం రామాంజనేయులు, శివ గంగాధర్ రెడ్డి, గురు ప్రతాప్ రెడ్డి, శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా, బండారు రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు
# అందజేసిన పరకాల మున్సిపల్ చైర్మన్



పరకాల (కదిలించే వార్త) జనవరి 12: హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన క్రాంతి జ్యోతి ఫౌండేషన్ చైర్మన్ రజిని రుద్రమ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరగగా ఈ పోటీలను పర్యవేక్షించి గెలుపొందిన వారికి



బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్మన్ సోదా అనిత. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోదా రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్స్ పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, పరకాల మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, మాజీ సర్పంచి రఘు పాల్గొన్నారు

## ఆత్మకూరు మండల కేంద్రంలో
# స్వామి వివేకానంద జయంతి వేడుకలు



ఆత్మకూర్ (కదిలించే వార్త) జనవరి 12: మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతిని భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోచమ్మ గుడి నుండి ఆత్మకూర్ పాత బస్టాండ్ మీదుగా కొత్త బస్టాండ్ లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి యువతకు వివేకానంద స్వామి మార్గ నిర్దేశకుడు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బలవంతుల రాజు, ఇర్సడ్ల సదానందం, కిసాన్ మోర్చా కన్వీనర్ వంగళ బుచ్చిరెడ్డి, బీజేవైఎం కన్వీనర్ సాయి కృష్ణ, మండల కార్యదర్శి రవ్వ శివప్రసాద్, బూత్ అధ్యక్షుడు వేముల సురేష్, అల్లి మహేందర్, బూర దశరథం, బత్తిని వీరస్వామి, పోగుల యాదగిరి, జిల్లెల్ల రజనీకాంత్ ,పెండ్యాల సునీల్ రెడ్డి, లకిడే నాగరాజు ,భయ్యా శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి ,మాచర్ల స్వామి, సోమేశ్వర్, ముద్దెర గోపాల్, పీసాల సాంబయ్య, గంటా రాహుల్ రెడ్డి ,మార్త రంజిత్, వివిధ గ్రామాల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యువతీ యువకులు వచ్చిన అవకాశాన్ని
## సద్వినియోగ పరచుకొని లక్ష్యాన్ని అధిగమించాలి...
### ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్

ధర్మవరం (కదిలించే వార్త) జనవరి 12: ధర్మవరం: శ్రీ వివేకానంద 162 వ జయంతి సందర్భంగా ధర్మవరంలోని సిఎన్బి ఫంక్షన్ హాల్ లో ఈనెల 09వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ మెగా జాబ్ మేళాలో దాదాపు 5120 మంది పాల్గొనగా 1668 మందికి 99 కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగినది. దీనిలో భాగంగా ఆదివారం వివేకానంద జయంతి సందర్భంగా ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ వివేకానంద చిత్రపటానికి నివాళులు అర్పించి, మంత్రి తమ ఆఫీసులో మెగా జాబ్ మేళా లో ఎంపిక అయిన యువతీ యువకులకు నియామక పత్రాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి మాట్లాడుతూ యువతీ యువకులు వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని, తమ కాళ్లపై తాము నిలబడి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకొని, తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరేవరకు ఎంత కష్టమైనా సరే సాధించి, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు. అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గం లో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు కావలసిన, నైపుణ్యాలను వారికి నైపుణ్య శిక్షణ ద్వారా ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ మాట్లాడుతూ జాబ్ మేళా సెలెక్ట్ అయిన వారందరూ కూడా జాబ్లో జాయిన్ అయ్యేవిధంగా చూస్తామని, మరిన్ని జాబ్ మేళాల ద్వారా సత్యసాయి జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు, అదేవిధంగా జాబ్ మేళాలో సెలెక్ట్ కాని వారికి తమ విద్యార్హతను బట్టి మంత్రి సలహాల మేరకు నైపుణ్య శిక్షణ అందిస్తామని తెలియజేశారు. అనంతరం జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన యువతి యువకులు మాట్లాడుతూ ఇలాంటి అవకాశం ధర్మవరం నియోజకవర్గం లో కల్పించిన ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ, మంత్రి కార్యాల ఇన్చార్జ్ హరీష్ బాబు, ముదిగుబ్బ మండలం ఎంపీపీ ఆదినారాయణ, జింక చంద్రశేఖర, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా కార్యచరణ కార్యదర్శిగా
# సాపట్ల లక్ష్మీనారాయణ ఎంపిక



గార్లదిన్నె (కదిలించే వార్త) జనవరి 12: గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామానికి చెందిన గార్ల దిన్నె మండల జడ్పిటిసి సాపట్ల సంధ్యారాణి భర్త సాపట్ల లక్ష్మీనారాయణకు ఇటీవల వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొందరికి జిల్లా అనుబంధ సంఘాలలో చోటు కల్పించడం జరిగింది అందులో భాగంగానే జిల్లా కార్యచ రణ కార్యదర్శిగా తనను ఎంపిక చేయడం జరిగిందని అందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి విధేయుడుగా ఉంటూ పార్టీ గెలుపుకు కృషి చేయడం జరుగుతుందని తనపై నమ్మకంతో ఈ పదవిని కల్పించినటువంటి వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి ఆలూరు సాంబశివారెడ్డికి జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు

## శాశ్వత సభ్యత్వం తీసుకున్న బల్లా పల్లవి దంపతులు

ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు నిర్ణయం తీసుకున్న బల్లా పల్లవి, బల్లా సురేష్ దంపతులు

జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ సమక్షంలో శాశ్వత సభ్యత్వాలు

బల్లా పల్లవి దంపతుల్ని అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్




అనంతపురం (కదిలించే వార్త) జనవరి 12: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు నగరంలోని మహిళా టీడీపీ నాయకురాలు బల్లా పల్లవి దంపతులు శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ సమక్షంలో వారు సభ్యత్వం తీసుకున్నారు. జిల్లా కార్యాలయంలో బల్లా పల్లవితో పాటు బల్లా సురేష్ కు శాశ్వత సభ్యత్వాల నమోదు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు. బల్లా పల్లవి గతంలోనే పార్టీ సభ్యత్వాల నమోదు కోసం లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు తాజాగా ఒక్కొక్కరు లక్ష రూపాయలు చెల్లించి బల్లా పల్లవి దంపతులు శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ వీరిని అభినందించారు. వెయ్యి మంది పేదలు సభ్యత్వం తీసుకునేందుకు గతంలో లక్ష రూపాయలు ఇవ్వడమే కాకుండా తాజాగా లక్ష రూపాయలతో ఇద్దరూ శాశ్వత సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమన్నారు. తెలుగుదేశం పార్టీకి బల్లా కుటుంబం మొదటి నుంచి ఎంతో బలంగా పని చేస్తోందన్నారు. ఖచ్చితంగా వీరి సేవల్ని పార్టీ గుర్తుంచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, రాష్ట్ర బెస్త సాధికార సభ్యులు మెకా షణ్ముఖ, లక్ష్మీ నాయుడమ్మ, పూల బాషా, శిరసాల రాంబాబు, కొండాపురం పవన్ చౌదరి, బండి అనిల్ కుమార్, ఎన్.బి.కే నారాయణస్వామి, రాయల్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ నిర్వాకం వల్లే ఏపికి ఆర్థిక కష్టాలు

చంద్రబాబు పరిపాలన అనుభవజ్ఞుడు కాబట్టే

ఆర్థికాభివృద్ధిలో ఏపి ముందడుగు

మినీ గోకులాలు ప్రారంభోత్సవంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె

సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





పుట్టపర్తి (కదిలించే వార్త) జనవరి 12: వై ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్ ఆర్థిక లోటు ఏర్పడిందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఓడి చెరువు మండలంలోని కొండక మార్ల లో మహిళా రైతులు సి.శ్రీదేవి,బి.శ్రీదేవి మహమ్మాదా బాద్ క్రాస్ లో బైరిశెట్టి , కుంట్లపల్లి లో ముసల రెడ్డి




నిర్మించిన మినీ గోకులలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , గత ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్ నిర్వాకం కారణంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలనలో అనుభవజ్ఞుడు కాబట్టే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 మాసాల్లోనే అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో అమలవుతున్నాయని తెలిపారు, ఈరోజు పేదలు సంతోషంగా ఉన్నారంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే కారణం అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని పేర్కొన్నారు .ఏపీ ఆర్టిక లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధిలో ఒకొక్క అడుగు ముందుకు పడుతోందని గుర్తు చేశారు. ఈ ఐదేళ్లలో ఏపీ పారిశ్రామిక రంగంగా అభివృద్ధి దిశగా అడుగులు పడనున్నట్లు తెలిపారు. అనంతరం పెద్దగుట్లపల్లి లో మోపురెడ్డి నిర్వహించిన విందు కార్యక్రమానికి మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హాజరయ్యారు .పెద్ద గుట్లపల్లి లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సోదరుడు పల్లె చంద్రశేఖర్ రెడ్డి వివాహం చేసుకున్న ఎద్దుల బయపరెడ్డి ,అశ్వర్థ రెడ్డి ఇంటికి వెళ్ళారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సోదరుడు పల్లె చంద్రశేఖర్ రెడ్డి సతీమణి విమలమ్మ స్వంత గ్రామం ఇది. అక్కడి నుంచి నల్లగుంట్ల పల్లి లో టిడిపి కార్యకర్త 11 రోజుల దిన కర్మ కార్యక్రమాలకు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు హాజరయ్యారు. కార్యక్రమంలో నియోజవర్గ జన సేన ఇన్ ఛార్జ్ పత్తి చంద్రశేఖర్, మండల కన్వీనర్ జయ చంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, పీట్లా సుధాకర్ , తుమ్మల మహబూబ్ బాషా ,నిజాం , లక్ష్మీనారాయణ రెడ్డి , జౌలి బాబా, వెంకట రంగారెడ్డి, శివారెడ్డి ,జాకీర్ ,మేకల ఈశ్వర్, రంగారెడ్డి ,పూల శివ ,రామంజి, సురేష్ ,బ్రహ్మానంద రెడ్డి, బాబు రెడ్డి ,బయపరెడ్డి టీడీపి ,బిజెపి ,జన సేన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి జనరల్ సెక్రెటరీ
## ఈశ్వర్ రెడ్డి నీ సన్మానించిన గ్రామస్తులు



చక్రాయపేట మండలం, (కదిలించే వార్త) జనవరి 12: బురుజు పల్లి గ్రామం వాసి కి ఇటీవల పులివెందుల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి జనరల్ సెక్రెటరీగా బందలకుంట ఈస్పిరెడ్డిని నియమించింది తొలిసారిగా వాళ్ళ గ్రామానికి చేరుకున్న బందలకుంట ఈశ్వర్ రెడ్డి ని గ్రామస్తులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు అదేవిధంగా ఆ గ్రామంలోని యూత్ కేకలు కట్ చేసి సంబరాలు



జరుపుకున్నారు అనంతరం ఈస్పిరెడ్డిని గ్రామ ప్రజలు శాలువాలతో సత్కరించారు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం పెట్టుకొని నాకు పులివెందల వైఎస్ఆర్సిపి జనరల్ సెక్రెటరీగా ఎన్నుకున్నందుకు నాకు సంతోషంగా ఉందన్నారు అదే విధంగా పార్టీ బలోపేతం కోసం నా సాయి శక్తుల పనిచేస్తానని ఏ కార్యకర్త అధైర్య పడాల్సిన అవసరం లేదని వచ్చేది మళ్లీ మన పార్టీని అని ఈశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగయ్య బసిరెడ్డి సూరయ్య కృష్ణారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రాంబాబు తులసి ప్రసాద్ రమేష్ బాబు కొప్పల శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గోరంట్ల లో పలు అభివృద్ధి
## కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సవితమ్మ

మాజి సియం వైయస్ జగన్ పై మంత్రి సవితమ్మ ఫైర్

బడుగు,బలహీన వర్గాల ద్రోహి జగన్





పెనుగొండ (కదిలించే వార్త) జనవరి 12: శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం తిప్పరాజు పల్లి గ్రామంలో గోకులం షెడ్ ను ప్రారంభించిన మంత్రి సవితమ్మ ..అనంతరం ఎర్రయ్య పల్లి గ్రామం నుండి మేరెడ్డి పల్లి గ్రామం వరకు 1 కోటి 14 లక్షల రూపాయల నిధులతో పూర్తి చేసిన బీటీ రోడ్డు ను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన మంత్రి సవితమ్మ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ శవ రాజకీయాలు చేసి,శవం దగ్గర కూడా నవ్వే జగన్ కి ,చంద్రబాబు గురించి మాట్లాడే హక్కు లేదని జగన్ పై మంత్రి సవితమ్మ ఫైర్ అయ్యారు.రాష్ట్ర వ్యాప్తంగ నేడు గోకులాలు ప్రారంభించాం, సంక్షేమంతో పాటు పశువుల క్షేమం కూడా ఆలోచిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ,తిరుమలలో పొరపాటున జరగరానిది జరిగితే దాని మీద ఇంత రాజకీయం చేయాలా అంటూ జగన్ పై మండిపడ్డారు.జగన్ కు 5 సంవత్సరాల్లో ప్రజల పై లేని ప్రేమ,ఈ ఆరు నెలల్లో వచ్చిందివైసిపి హయంలో గతుకులు,గుంతల మయం అయ్యిన రోడ్లు ,నేడు నూతన రోడ్లతో స్వర్ణాంధ్ర వైపు ఆంధ్రప్రదేశ్ పరుగులు తీస్తోందని అన్నారు. ,ఐరన్ లెగ్ అయిన జగన్ ను ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసారు,అయిన జగన్ కు బుద్ధి రాలేద అంటూ మండిపడ్డ మంత్రి సవితమ్మ.. నాడు మీ పాలన,మీ అభివృద్ధి చూసాం,నేడు కూటమి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమం రాష్ట్రం తో పాటు ప్రపంచం కూడా చూస్తోందిని అనవసర మాటలు మాట్లాడటం మానేసి,ఇప్పటికైన బుద్ధి తెచ్చుకోండి అంటూ పులివెందుల ఎమ్మెల్యే జగన్ , వైసిపి నాయకులపై ఫైర్ అయ్యిన రాష్ట్ర బీసీ సంక్షేమం,చేనేత,జౌళి శాఖా మంత్రి సవితమ్మ... ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల పట్టణ కన్వీనర్ గా
## ఎన్నికైన దాసిరెడ్డి హాల్ గంగాధర రెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 12: పులివెందుల పట్టణ కన్వీనర్ గా ఎన్నికైన దాసిరెడ్డి హాల్ గంగాధర్ రెడ్డి నియామకం అయినట్లు వైసిపి పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం రెండవ సారి కల్పించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, వైఎస్ అవినాష్ రెడ్డి కి మరియు వైఎస్ మనోహర్ రెడ్డి కి , దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కి కృత్నతలు తెలియజేసుకుంటూ, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి మళ్ళీ ఎప్పుడు ఎన్నికలు జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం కైవసం చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తా అని తెలియచేశారు.

## వైఎస్ఆర్సీపీ పట్టణ కన్వీనర్లుగా గంగాధర్ రెడ్డి, హాఫీజ్ లు






పులివెందుల (కదిలించే వార్త) జనవరి 12: వైఎస్ఆర్సీపీ పట్టణ కన్వీనర్లుగా క్లస్టర్ వన్ గంగాధర్ రెడ్డి, క్లస్టర్ 2 హాఫీజ్ లు నియమితులయ్యారు. ఈ మేరకు వారికి వైసిపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.పులివెందుల లో వైసిపి లో కీలక నాయకులుగా వ్యవహరిస్తూ గతంలో వైసిపి కన్వీనర్లుగా పనిచేశారు. గతంలోఎన్నికల్లో కీలకంగా పనిచేసిన గంగాధర్ రెడ్డి, హాఫీజ్ లను వైసిపి అధిష్టానం ఎంపిక చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మా మీద నమ్మకంతో మాకు అప్పగించిన బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని మాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి కి, నియోజవర్గ ఇన్చార్జి వైయస్ భాస్కర్ రెడ్డి కి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి కి, వైయస్ కుటుంబ సభ్యులకుప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## భోగి రోజున గోదా దేవి -శ్రీకృష్ణ ల కళ్యాణం



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 12: పులివెందుల పట్టణంలోని పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో రేపు భోగి రోజున శ్రీ గోదాదేవి శ్రీకృష్ణుల కళ్యాణాన్ని ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటరమణ తెలిపారు. పెద్దపల్లి శ్రీనివాసులు, మంజుల దంపతులు, తిరుపాలు, సుబ్బమ్మ దంపతుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్ స్వామి నేతృతంలో నిర్వహిస్తున్నారని ఆయన వెల్లడించారు ఈ కార్యక్రమంలో శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం చైర్మన్ సుధీకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని ఆయన వెల్లడించారు. శ్రీ గోదాదేవి శ్రీకృష్ణుల కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులకు పాత్రులు కావాలని ఆయన వెల్లడించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



కదిరి రూరల్ (కదిలించే వార్త) జనవరి 12: కదిరి టౌన్, హిందూపూర్ రోడ్, చెక్ పోస్ట్ దగ్గర ఖాళీ ప్రదేశములో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృత దేహము పడి ఉన్న సమాచారం రాగ పోలీసులు అక్కడికి వెళ్లి విచారించగ ఆ మృత దేహము సుమారు మూడు రోజుల నుంచి ఉన్నట్లు తెలియు చున్నది. మృతుడి వివరాలు విచారించగా అతని పేరు నవీన్ కుమార్, వయసు 25 సంవత్సరాలు, తండ్రి అది నారాయణ, శేషనే పల్లి గ్రామము, బాగే పల్లి తాలూకాగా తెలిసినది. మృతుడు ఎక్కువగా తాగే అలవాటు ఉన్నదని అతని మానసిక పరిస్థితి కూడా సరిగా ఉండదని మృతుడి బంధువులు తెలియజేయడము జరిగింది. వారు వచ్చి ఫిర్యాదు ఇచ్చిన తరువాత కేసు నమోదు చేయడము జరుగుతుంది. అని అన్నారు ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కదిరి టౌన్ పియస్



## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక
### టెన్త్ క్లాస్ 2004 2005 పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 12: శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండలం తనకల్ గవర్నమెంట్ హైస్కూల్లో 2004 2005 టెన్త్ క్లాస్ స్టూడెంట్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ 20 సంవత్సరాలకు ఒకసారి కలిశారు. అదేవిధంగా టీచర్స్ స్టూడెంట్స్ కలిసి చాలా ఆనందంగా ఉందని టీచర్స్ పేర్కొన్నారు స్టూడెంట్స్ అందరూ కలిసి ఈరోజు మాకు పండగ ఇంకా రెండు రోజులు ఉండగానే పండగ వాతావరణం చేసుకున్నాం తనకల్ హైస్కూల్ చూసి చాలా బాధపడ్డారు మేము చదువుకునే రోజుల్లో మాకు టీచర్స్ చాలామంది ఉండేవారు. కానీ ఇప్పుడు తనకల్ హైస్కూల్లో టీచర్స్ లేక స్టూడెంట్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారు మేము చదువుకునే రోజుల్లో టెన్త్ క్లాస్ 300 మంది స్ట్రెంత్ ఉండేవాళ్లు కానీ ఇప్పుడు స్కూల్ మొత్తం పిల్లలు 500 మంది కూడా సరిగ్గా లేరు ఇలాగే కొనసాగితే గవర్నమెంట్ హై స్కూల్ రాబోయే రోజుల్లో చదువుకోవడానికి స్టూడెంట్స్ కరువైపోతారు ఇలా ఉండకూడదని ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ హైస్కూల్లో చదివించాలని తల్లిదండ్రుల్ని చుట్టుపక్కల ఉండే వాళ్ళని గవర్నమెంట్ హై స్కూల్లో చదివించాలని టీచర్స్ కోరారు 2004 2005 బ్యాచ్ తనకల్ హైస్కూల్ కి కంప్యూటర్ ప్రింటర్ హై స్కూల్లో చదువుకునే పిల్లలకి జిరాక్స్ కానీ అలాంటివి ఏమన్నా ఉంటే ఫ్రీగా స్కూల్లోనే చేసుకోవొచ్చు విధంగా ఇవ్వటం జరిగింది అందరూ బాగా చదువుకోవాలి అందరూ బాగా ఆడుకోవాలి



## ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలి

వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆకాంక్ష

జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



అనంతపురము, (కదిలించే వార్త) జనవరి 12: భోగ భాగ్యాల భోగి.. సుఖ సంతోషాల సంక్రాంతి.. కమ్మని వంటల కనుమ.. కలబోసి అందరి ఇంట ఆనందం వెల్లివిరియాలని వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి' అని పేర్కొన్నారు. పండుగ సంబరాలతో తెలుగులోగిళ్లు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న మాటకు కట్టుబడి దేశచరిత్రలో ఏ రాష్ట్రంలోనూ చేయని విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నదాతల సంక్షేమానికి చర్యలు తీసుకున్నారని అనంత గుర్తు చేశారు. ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

సంక్రాంతి పండగ ఆనందంగా సందడిగా జరుపుకోవాలి

రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత



,పెనుకొండ **(కదిలించే వార్త) జనవరి 12:** సంక్రాంతి పండుగ పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలు ,కూటమి నాయకులు కార్యకర్తలు మరియు మీడియా సోదరులకు మంత్రి సవితమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండగ అందరిలో ఆనందాలు నింపాలని ఇంటిల్లిపాది ఈ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు., భోగి, మకర సంక్రాంతి, కనుమలను రాష్ట్ర ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రి సవితమ్మ



పెనుగొండ **(కదిలించే వార్త) జనవరి 12:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గోరంట్ల మండల కూటమి నాయకులతో కలిసి నివాళులర్పించిన మంత్రి సవితమ్మ. ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది.

### యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద గారు

దేశాభివృద్ధిలో కీలకం యువత అని, అలాంటి శక్తికి స్ఫూర్తి స్వామి వివేకానంద గారని తెలియ చేసిన మంత్రి సవితమ్మ దేశ విదేశాల్లో ఉన్న భారతీయ యువతను ప్రసంగాలతో, రచనతో ఉత్తేజపరిచారని, ఎదిగే స్ఫూర్తిని రగిలింప చేశారని, స్వాతంత్ర్య సమరం వైపు నడిచేలా దశా దిశా చేసారని అన్నారు. అత్యంత ఎక్కువ మంది ఉన్న భారతదేశంలో యువత స్వామి వివేకా నంద గారి అడుగుజాడల్లో నడుచుకోవాలన్న మంత్రి సవితమ్మ

## సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలి

- ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

- రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్



అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 12:** రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ ఎంతో ముఖ్యమైన పండుగని, మూడు రోజులపాటు నిర్వహించుకునే ఈ పండుగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని కోరుకున్నారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారని, మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభమవుతుందని, ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారన్నారు. సంక్రాంతిని ప్రజలంతా మూడు రోజులపాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారన్నారు. సంక్రాంతి పండుగను మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుందని, ఈ పండుగను పెద్ద పండుగగా ఆంధ్రులు జరుపుకుంటారన్నారు. ప్రజలంతా భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు మంత్రి తెలియజేశారు.

## కోడి పందేలు నిర్వహిస్తే తాటతీస్తాం

కోడి పందేలకు అనుమతి లేదు ఎస్సై




పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 12:** సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేలకు ఎలాంటి అనుమతులు లేవని ఎస్ఐలు నారాయణ, విష్ణు లు పేర్కొన్నారు. ఆదివారం పులివెందుల మండలం ఇ. కొత్తపల్లి గ్రామంలో వారు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు జూదం ఆడినా, నిర్వహించినా కఠిన చర్యలు తప్పవన్నారు. సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా ఆనందంగా బంధువులతో, జరుపుకోవాలన్నారు. అందుకు విరుద్ధంగా కోడిపందాలు, జూదం, నిర్వహిస్తే తాటతీస్తామని ప్రజలకు హెచ్చరించారు.

## జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు శుభాకాంక్షలు

ఇంటిల్లిపాది సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్ష

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 12:** భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు పురస్కరించుకుని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటిల్లిపాది సంతోషంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళ్లకుండా భోగి, మకర సంక్రాంతి, కనుమలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## గోకులం షెడ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



కనేకల్ **(కదిలించే వార్త) జనవరి 12:** కనేకల్ మండలం గ్రామంలో ఆదివారం రోజున రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు గోకులం షెడ్డు ప్రారంభించారు. తర్వాత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పరి పాలనలో అభివృద్ధి పనులు ఆరు నెలలోనే పురుడు పోసుకుందని ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లడానికి చంద్రబాబు నాయకత్వమే శరణ్యమని అలాగే ప్రజలు 164 స్థానాలు తెలుగుదేశం పార్టీకి గెలిపించి ఇచ్చి గౌరవించరని ప్రజలకు కృతజ్ఞతగా ఈరోజు ప్రతి గ్రామంలోనూ ప్రతి పట్టణాలలోనూ జరుగుతున్న అభివృద్ధి పనులే కారణమని అని, అలాగే రాయదుర్గం నియోజకవర్గం కనేకల్ మండలంలో ని బెనేకల్ గ్రామాల్లోను సిమెంట్ రోడ్లు వేయడానికి 16 కోట్ల 44 లక్ష రూపాయలను మంజూరు చేసిందని 400 యొక్క పనులను చేపట్టడం జరుగుతున్నదని ఇందులోని కనేకల్లోనే 93 పనులకు గాను నాలుగు కోట్ల పదిలక్షలు మంజూరు చేశామని, ఇప్పటిదాకా 70 పనులను పూర్తి చేశామని , ఇందుకు మూడు కోట్ల 20 లక్షల రూపాయలను ఖర్చు చేశాము అని ఇంకా 23 పనులు మిగిలి ఉన్నాయని 90 లక్షలు రూపాయలు ఖర్చు చేయాలని ఉందని ఈ నెలాఖరు లోపల ఈ పనులన్నీ పూర్తి చేయాలని తెలిపారు. అలాగే రైతులను ఆదుకోవాలని రైతుల కోసం గోకులం షెడ్లను ప్రారంభం చేస్తున్నాం అని ఇలాంటి గోకులం షెడ్లు రాయదుర్గంలోనే 300 పైన గోకులం షెడ్లు పనులను జరుగుతున్నాయని తెలిపారు. కాబట్టి వీటి వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఇలాంటి పనులు ఏ పార్టీ కూడా చేయదని గడిచిన ఐదు సంవత్సరాలు వైయస్సార్ పరిపాలనలో ఇలాంటి అభివృద్ధి పనులు జరగలేదని జగన్మోహన్ రెడ్డి పరి పాలనలో ఇలాంటి పనులను అడుగంటిపోయాయి, రైతు సంక్షేమ పనులను పూర్తిగా గాలికి వదిలేసారని చంద్రబాబు పరిపాలనలో మరియు పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రజల కోసం గ్రామాలను ఈరోజు మంచి కార్యక్రమాలు అభివృద్ధి పనులు ప్రారంభ ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## నాడు-నేడు అంటే ఎమ్మెల్యే దగ్గుపాటి చేతల్లో చూపించారు

6నెలల్లో నియోజకవర్గంలో రోడ్ల రూపు రేఖలు మార్చేస్తున్నారు

వేగంగా రోడ్ల నిర్మాణంపై అర్బన్ నియోజకవర్గ ప్రజల హర్షం

ఎమ్మెల్యే దగ్గుపాటి మార్క్ ఏంటో ప్రజలు చూస్తున్నారంటూ చర్చ



కదిలించే వార్త, **(కదిలించే వార్త) జనవరి 12:** గతంలో నాడు - నేడు అంటూ పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం చేస్తే.. అసలు పదానికి నిజమైన అర్థాన్ని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేతల్లో చూపించారని నియోజకవర్గంలో ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా రోడ్ల విషయంలో వచ్చిన మార్పు పై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో ప్రధానంగా రాంనగర్ 80ఫీట్ రోడ్డు, రుద్రంపేట నుంచి పివికెకే కళాశాల వరకు ఉన్న రోడ్లు తీవ్ర అధ్వాన్న పరిస్థితుల్లో ఉండేవి. ఈ మార్గంలో వెళ్లాలంటే వాహనదారులు భయపడే పరిస్థితి ఉండేది. మోకాలి లోతులు గుంతలు, దుమ్ము ధూళితో ఇబ్బందులు పడే వారు. వీటిని బాగు చేయాలని ఎన్నో సార్లు విజ్ఞప్తులు చేసినా గత ప్రభుత్వంలో పట్టించుకోలేదు. ఎన్నికల ప్రచార సమయంలోనే ఈ రోడ్ల దుస్థితి గురించి స్థానికులు దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. ఆ తర్వాత ఎమ్మెల్యే అయ్యాక ఈ పనులపై దగ్గుపాటి ఫోకస్ చేశారు. వెంటనే నిధులు మంజూరు చేయించి రోడ్డు పనులు ప్రారంభించారు. కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఈ రోడ్ల రూపు రేఖలు మార్చేశారు. సరిగ్గా ఆరు నెలల క్రితం ఈ మార్గం వచ్చిన వారు.. ఇప్పుడు ఇదే మార్గంలో వస్తే గుర్తు పట్టలేని విధంగా మార్చేశారు. దీనిపై ప్రయాణికులే కాకుండా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాడు రోడ్లు ఎలా ఉన్నాయో నేడు రోడ్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు ప్రజలు చర్చించుకుంటున్నారు. అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మార్క్ ఏంటో ప్రజలు ఇప్పటికే చూశారని అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని వారు అంటున్నారు

## ఉపాధి హామీ పథకం అమలులో అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలవాలి

మినీ గోకులం షెడ్లను ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.

బెలుగుప్ప మండలం అంకంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మినీ గోకులం షెడ్లు, హైడెన్ సిటీ ప్లాంటేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 12:** రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం అమలులో అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.పేర్కొన్నారు. ఆదివారం బెలుగుప్ప మండలం అంకంపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రెండు మినీ గోకులం షెడ్లు (పశువుల షెడ్స్)ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అంకంపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు మదన్ మోహన్, ఎం.భాస్కర్ లకు మినీ గోకులం షెడ్ లను ఒక్కొక్కటి రూ.2.30 అంచనా వ్యయంతో మంజూరు చేయగా, అందులో 10 శాతం లబ్ధిదారుల వాటాతో షెడ్లు నిర్మించడం జరిగింది. మినీ గోకులం షెడ్ లను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.9.62 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన హైడెన్ సిటీ ప్లాంటేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పాఠశాల ఆవరణంలో చెట్లను నాటారు. -ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద మినీ గోకులం షెడ్లు, హైడెన్ సిటీ ప్లాంటేషన్ ను ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో చిత్తూరు జిల్లాకు అత్యధికంగా మినీ గోకులం షెడ్లు మంజూరు చేయడం జరిగిందని, అనంతరం రెండవ స్థానంలో అతి ఎక్కువగా అనంతపురం జిల్లాలో 1,627 షెడ్లు మంజూరు చేయడం జరగగా, అందులో జిల్లాలో ఇప్పటివరకు 600కు పైగా మినీ గోకులం షెడ్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. షెడ్ల నిర్మాణం పూర్తి చేయడంలో జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచిందన్నారు. గ్రామాల్లో పశువుల పై ఆధారపడి జీవిస్తున్న రైతాంగానికి వేలు చేయాలని మినీ గోకులం షెడ్లు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. మినీ గోకులం షెడ్లను ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. షెడ్లు కావాలని ఎవరైనా అడిగితే ఎంపీడీవో ద్వారా పంపిస్తే వాటిని కూడా మంజూరు చేస్తామన్నారు. మంజూరు తీసుకున్న వాటిని వేగంగా పూర్తి చేయాలని, ఇందుకు సంబంధించి ఇసుక, సిమెంట్, ఇతర మెటీరియల్ ను తెప్పించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మినీ గోకులం షెడ్ ల మంజూరు, నిర్మాణంలో బాగా పనిచేస్తున్న డ్వామా పిడి, అధికారులను, సిబ్బందిని అభినందించారు. రానున్న వేసవిలో ఉపాధి హామీ పథకం కింద పొలాల్లో ఉపాధి పనులు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో శ్రీకాకుళం, అనంతపురం, ప్రకాశం జిల్లాలలో పొటెన్షియల్ బాగా ఎక్కువ ఉందని, పథకం అమలులో అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలపాలన్నారు. ఉపాధి హామీ పథకం ఎంతో మంచి పథకం అని, ఉపాధి పనుల్లో అందరూ పాల్గొనాలని, గ్రామస్థాయిలో గ్రామస్తులు సంపూర్ణంగా ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, నిత్యం ఈ పథకంపై సమీక్ష నిర్వహిస్తూ పనులు బాగా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సలీం భాష, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, వెటర్నరీ ఏడి శ్రీనివాస గుప్తా, ఎంపీపీ పెద్దన్న, జెడ్పిటిసి మమత, సర్పంచ్ రుద్రానంద, ఎంపీటీసీ ప్రభావతి, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపీఓ సూర్యప్రకాష్, వెటర్నరీ డాక్టర్ రమేష్, కళ్యాణదుర్గం డాక్టర్ మంజునాథ్, ఆర్ఐ రమాదేవి, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాడు-నేడు అంటే ఎమ్మెల్యే దగ్గుపాటి చేతల్లో చూపించారు

6నెలల్లో నియోజకవర్గంలో రోడ్ల రూపు రేఖలు మార్చేస్తున్నారు

వేగంగా రోడ్ల నిర్మాణంపై అర్బన్ నియోజకవర్గ ప్రజల హర్షం

ఎమ్మెల్యే దగ్గుపాటి మార్క్ ఏంటో ప్రజలు చూస్తున్నారంటూ చర్చ



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 12:** గతంలో నాడు -నేడు అంటూ పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం చేస్తే.. అసలు పదానికి నిజమైన అర్థాన్ని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేతల్లో చూపించారని నియోజకవర్గంలో ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా రోడ్ల విషయంలో వచ్చిన మార్పు పై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో ప్రధానంగా రాంనగర్ 80ఫీట్ రోడ్డు, రుద్రంపేట నుంచి పివికెకే కళాశాల వరకు ఉన్న రోడ్లు తీవ్ర అధ్వాన్న పరిస్థితుల్లో ఉండేవి. ఈ మార్గంలో వెళ్లాలంటే వాహనదారులు భయపడే పరిస్థితి ఉండేది. మోకాలి లోతులు గుంతలు, దుమ్ము ధూళితో ఇబ్బందులు పడే వారు. వీటిని బాగు చేయాలని ఎన్నో సార్లు విజ్ఞప్తులు చేసినా గత ప్రభుత్వంలో పట్టించుకోలేదు. ఎన్నికల ప్రచార సమయంలోనే ఈ రోడ్ల దుస్థితి గురించి స్థానికులు దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. ఆ తర్వాత ఎమ్మెల్యే అయ్యాక ఈ పనులపై దగ్గుపాటి ఫోకస్ చేశారు. వెంటనే నిధులు మంజూరు చేయించి రోడ్డు పనులు ప్రారంభించారు. కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఈ రోడ్ల రూపు రేఖలు మార్చేశారు. సరిగ్గా ఆరు నెలల క్రితం ఈ మార్గం వచ్చిన వారు.. ఇప్పుడు ఇదే మార్గంలో వస్తే గుర్తు పట్టలేని విధంగా మార్చేశారు. దీనిపై ప్రయాణికులే కాకుండా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాడు రోడ్లు ఎలా ఉన్నాయో నేడు రోడ్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు ప్రజలు చర్చించుకుంటున్నారు. అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మార్క్ ఏంటో ప్రజలు ఇప్పటికే చూశారని అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని వారు అంటున్నారు.

## శాశ్వత సభ్యత్వం తీసుకున్న బల్లా పల్లవి దంపతులు

ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు నిర్ణయం

తీసుకున్న బల్లా పల్లవి, బల్లా సురేష్ దంపతులు

జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు

యాదవ్ సమక్షంలో శాశ్వత సభ్యత్వాలు

బల్లా పల్లవి దంపతుల్ని అభినందించిన ఎమ్మెల్యే

దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్




అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 12:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి దంపతులు శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ సమక్షంలో వారు సభ్యత్వం తీసుకున్నారు. జిల్లా కార్యాలయంలో బల్లా పల్లవితో పాటు బల్లా సురేష్ కు శాశ్వత సభ్యత్వాల నమోదు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు. బల్లా పల్లవి గతంలోనే పార్టీ సభ్యత్వాల నమోదు కోసం లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు తాజాగా ఒక్కొక్కరు లక్ష రూపాయలు చెల్లించి బల్లా పల్లవి దంపతులు శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ వీరిని అభినందించారు. వెయ్యి మంది పేదలు సభ్యత్వం తీసుకునేందుకు గతంలో లక్ష రూపాయలు ఇవ్వడమే కాకుండా తాజాగా లక్ష రూపాయలతో ఇద్దరూ శాశ్వత సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమన్నారు. తెలుగుదేశం పార్టీకి బల్లా కుటుంబం మొదటి నుంచి ఎంతో బలంగా పని చేస్తోందన్నారు. ఖచ్చితంగా వీరి సేవల్ని పార్టీ గుర్తుంచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, రాష్ట్ర బెస్త సాధికార సభ్యులు మెకా షణ్ముఖ, లక్ష్మీ నాయుడమ్మ, పూల బాషా, శిరసాల రాంబాబు, కొండాపురం పవన్ చౌదరి, బండి అనిల్ కుమార్, ఎన్.బి.కే నారాయణస్వామి, రాయల్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా ఎస్పీ .జగదీష్ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ వాహనాల తనిఖీలు

అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 12:** జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, ఓవర్లోడింగ్ డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు.

# భార్య ప్రిస్సిల్లాకు అపూర్వ కానుక ఇచ్చిన మెటా సీఈవో జుకర్‌బర్గ్.. ఫొటోలు వైరల్



ఫేస్‌బుక్ సహ వ్యవస్థాపకుడు, మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తన భార్య ప్రిస్సిల్లా చాను పై తనకున్న ప్రేమను వినూత్నంగా చాటుకున్నారు. ఆమెకు జీవితాంతం గుర్తుండిపోయే అపూర్వ కానుక ఇచ్చారు. రోమన్ సంప్రదాయంలో ఆమె శిల్పాన్ని చెక్కించి బహుమతిగా ఇచ్చారు.ఈ విగ్రహాన్ని ఇంటి పెరట్లో ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను జుకర్ బర్గ్ ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. తన విగ్రహం వద్ద ప్రిస్సిల్లా కాఫీ తాగుతూ ఫొటోలకు ఫోజులిచ్చారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ శిల్పాన్ని న్యూయార్క్ నగరానికి చెందిన ప్రసిద్ధ కళాకారుడు డేనియల్ అర్షమ్ రూపొందించినట్లు తెలిసింది.కాగా, జుకర్‌బర్గ్ %-% ప్రిస్సిల్లాది ప్రేమ వివాహం అన్న విషయం తెలిసిందే. హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుకుంటున్న సమయంలో ఇద్దరి మధ్య ప్రేమ చిగురించింది. ఇది కాస్తా ప్రేమకు దారి తీయడంతో కొన్నేళ్లపాటు డేటింగ్‌లో ఉన్నారు. 2012 మే 19న వివాహం చేసుకుని ఒక్కటయ్యారు. ఈ ప్రేమ జంటకు ముగ్గురు సంతానం. 2015లో మాక్సిమా చాన్ అనే అమ్మాయి జన్మించింది. ఆ తర్వాత ఆగస్టు 2017లో మరో పాప 'ఆగస్ట్' జన్మించింది. ఇక గతేడాది అంటే 2023 మార్చిలో మరో పాప అరేలియా చాన్‌కు ప్రిస్సిల్లా జన్మనిచ్చిన విషయం తెలిసిందే.

# బీవోబీ మాన్‌సూన్ డిపాజిట్ స్కీం

## 399 రోజుల కాలపరిమితి డిపాజిట్లపై 7.25 శాతం వడ్డీ ఆఫర్

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) డిపాజిట్‌దా రులకు ప్రత్యేక స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. మాన్‌సూన్ ధమాఖా పేరుతో ప్రవేశపెట్టిన ఈ స్కీం కింద అత్యధిక వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. 399 రోజుల కాలపరిమితితో డిపాజిట్ చేసినవారికి 7.25 శాతం వడ్డీను చెల్లించనున్నది. అలాగే 333 రోజుల కాలపరిమితి కలిగిన మరో డిపాజిట్ స్కీంపై కూడా 7.15 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. దీంతోపాటు ఈ నెల 13 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల డిపాజిట్లపై వడ్డీరేట్లలో పలు మార్పులు చేసింది. ఏడు రోజుల నుంచి 10 ఏండ్లలోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేటు 4.25 శాతం నుంచి 7.25 శాతం మధ్యలో చెల్లిస్తున్నది. సీనియర్ సిటిజన్లకు మరో అర శాతం అధనంగా 4.75 శాతం మొదలుకొని 7.75 శాతం గరిష్ఠ స్థాయిలో ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. రూ.3 కోట్ల లోపు డిపాజిట్లకు మాత్రమే ఈ ఆఫర్ వర్తించనున్నదని పేర్కొంది. అలాగే ఇప్పటికే ఫెడరల్ బ్యాంక్, పీఎన్‌బీ, కర్ణాటక బ్యాంక్, యూబీఐలు తమ వడ్డీరేట్లలో మార్పులు చేశాయి కూడా.

# బిజినెస్ క్లాస్‌కు పెరుగుతున్న డిమాండ్

## ఇప్పటికే ఆఫర్ చేస్తున్న ఎయిర్ ఇండియా, విస్తారా..త్వరలో ఇండిగో




భారత్‌లో బిజినెస్ క్లాస్‌లో విమాన ప్రయాణం చేసే వారి సంఖ్య నానాటికి పెరుగుతున్నది. ప్రయాణ సౌలభ్యం కోసం బిజినెస్ క్లాస్‌లో ప్రయాణించేందుకు చాలా మంది మొగ్గు చూపిస్తున్నారు. దీంతో ఈ తరగతి ప్రయాణికులను ఆకట్టుకోవడానికి విమాన రంగ సంస్థల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నది. ఇప్పటికే ఎయిర్ ఇండియా, విస్తారా సంస్థలు ఈ బిజినెస్ క్లాస్ ప్రయాణ సేవలు అందిస్తుండగా..తాజాగా దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగో కూడా వీటికి పోటీకి సిద్ధమైంది. నవంబరు నుంచి 'ఇండిగోస్ట్రెచ్' పేరిట బిజినస్ క్లాస్ సేవలు అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. ఢిల్లీ నుంచి దేశంలోని వివిధ మెట్రో నగరాలకు ప్రయాణించే 12 విమానాల్లో మొదట బిజినెస్ క్లాస్ సీట్లను ఏర్పాటు చేయనుంది.

# వెంటనే స్పామ్ కాల్స్‌పై వేటేయండి!

## టెలికం కంపెనీలకు ట్రాయ్ ఆదేశం




స్పామ్ కాల్స్‌తో ఇబ్బందులు పడుతున్నవారికి భారీ ఊరట లభించినట్లు అయింది. వీటిని నియంత్రించడానికి టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ ఇప్పటికే నడుం బిగించగా..తాజాగా వీటికి సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేసింది. రిజిస్టర్ కానీ టెలి మార్కెట్ సేవలు అందిస్తున్న సంస్థల నుంచి వచ్చే కాల్స్‌ను వెంటనే నిలిపివేయా లని టెలికం సంస్థలకు ట్రాయ్ స్పష్టంచేసింది. ప్రమోషనల్, ప్రీ రికార్డెడ్, కంప్యూటర్ జనరేటెడ్ కాల్స్‌ను వెంటనే నిలిపివేసేతే ఆదేశాలు అమలు చేయాలని, దీనిపై క్ర మం తప్పకుండా నివేదిక అందచేయాలని ఆదేశించింది. ప్రతినెల 1న, 16వ తేదీన ఇందుకు సంబంధించి డాటాను సమర్పించాలని సూచించింది. స్పామ్ కాల్స్‌పై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ట్రాయ్ ఈ ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై రెండేండ్ల పాటు యాక్సెస్‌ను నిలిపివేస్తామని, బ్లాక్ లిస్ట్‌లో పెడతామని హెచ్చరించింది. స్పామ్ కాల్స్‌పై గత వారం బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, టాటా టెలి సర్వీసెస్ తదితర టెలికం కంపెనీల చీఫ్ రెగ్యులేటరీ ఆఫీసర్లతో ట్రాయ్ చీఫ్ సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో తాజా ఆదేశాలు వెలువడటం గమనార్హం.

# జోస్ ఆలుక్కాస్‌లో 60 ఏండ్ల వేడుకలు

## 6 కోట్ల విలువైన బహుమతులు




దేశీయ రిటైల్ నగల వ్యాపారంలో అగ్రగామి సంస్థ జోస్ ఆలుక్కాస్.. 60 ఏండ్ల వేడుకలకు వేదికైంది. 1964లో కేరళలోని త్రిస్సూర్‌లో మొదలైన ఈ సంస్థ.. తెలంగాణ, ఏపీసహా దక్షిణాది రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున విస్తరించింది. గల్ఫ్‌లోనూ వ్యాపార కార్యకలాపాలు చేస్తున్నది. ఈ క్రమంలోనే ఇప్పుడు 60వ వార్షికోత్సవాలను జరుపుకొంటున్నది. ఇందులో భాగంగా తమ కస్టమర్లకు రూ.6 కోట్ల విలువైన బహుమతులను అందిస్తున్నది. వీటిలో 6 ఎంజీ ఆస్టర్ కార్లతోపాటు వివిధ రకా ల గృహోపకరణాలు, బంగారు నాణేలూ ఉన్నాయి. అంతేగాక వజ్రాభరణాలపై 20 శాతం, ప్లాటినం నగలపై 7 శాతం తగ్గింపునూ పొందవచ్చు. ఆకర్షణీయ రీతిలో డైమండ్ జ్యుయెల్లరీ ఎక్స్ఛేంజ్ ఆఫర్ కూడా అందుబాటులో ఉన్నది.

### హీరో లాభం 1,032 కోట్లు

ద్విచక్ర వాహన సంస్థ హీరో మోటోకార్ప్ లాభా లు టాప్‌గేర్‌లో దూసుకుపోయాయి. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను పన్నులు చెల్లించిన తర్వాత రూ.1,032 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.701 కోట్లతో పోలిస్తే 47 శాతం వృద్ధిని కనబరిచింది. అమ్మకాలు భారీగా పుంజుకోవడం వల్లనే ఆకర్షణీయమైన లాభాలు నమోదుచేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.8,851 కోట్ల నుంచి రూ.10,211 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది.

### రెయిన్‌బో ప్రాఫిట్ డౌన్

రెయిన్‌బో హాస్పిటల్స్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రవేశపెట్టింది. జూన్ త్రైమాసికానికిగాను కంపెనీ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 4 శాతం తగ్గి రూ.40 కోట్లకు పరిమితమైంది.

# కొనుగోళ్లకు దూరంగా..79 వేల దిగువకు సెన్సెక్స్

## ఒక్కరోజే 693 పాయింట్లు పతనం
## 208 పాయింట్లు దిగజారిన నిఫ్టీ
## అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు
## రూ.4.52 లక్షల కోట్ల సంపద ఆవిరి



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలకు లోనయ్యాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 692.89 పాయింట్లు లేదా 0.87 శాతం క్షీణించి 79 వేల స్థాయికి దిగువన 78,956.03 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 759.54 పాయింట్లు పడిపోయింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 208 పాయింట్లు లేదా 0.85 శాతం కోల్పోయి 24,139 వద్ద స్థిరపడింది. విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణల మధ్య హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్బీఐ, ఐటీసీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్ విలువ అత్యధికంగా 3 శాతానికిపైగా పడింది.

### రంగాలవారీగా..

కమోడిటీ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌ను ఇన్వెస్టర్లు దూరం పెట్టారు. 1.84 శాతం నుంచి 1.45 శాతం మేర కోల్పోయాయి. మెటల్, సర్వీసెస్, క్యాపిటల్ గూడ్స్ షేర్లూ మదుపరులను ఆకట్టుకోలేకపోయాయి. 1.37 శాతం నుంచి 0.84 శాతం మేర పడిపోయాయి. అలాగే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.16 శాతం, మిడ్‌క్యాప్ 0.98 శాతం తగ్గాయి. నిజానికి ఈక్విటీ మార్కెట్లు ఉదయం ఆరంభంలో స్వల్ప నష్టాలతోనే మొదలయ్యాయి. అయితే సమయం గడుస్తున్నకొద్దీ నష్టాలు పెరుగుతూపోయాయి. జూలై నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం ఆకర్షణీయ స్థాయిలో తగ్గుముఖం పట్టినా.. జూన్ నెలలో పారిశ్రామికోత్పత్తి సూచీ పతనం కావడం.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

### గ్లోబల్ మార్కెట్లలో..

అంతర్జాతీయ మార్కెట్ల విషయానికొస్తే.. ఆసియా ప్రధాన మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఐరోపాలోని కీలక సూచీలైన జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్ కూడా లాభాల్లోనే కదలాడుతున్నాయి. సోమవారం అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఒక్కరోజే విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) రూ.4,680.51 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు.

### మార్కెట్ విలువ క్షీణత

వరుస నష్టాల్లో కదలాడుతున్న స్టాక్ మార్కెట్లలో మదుపరుల సంపద క్రమేణా ఆవిరైపోతున్నది. ఈ ఒక్కరోజే రూ.4.52 లక్షల కోట్లు హరించుకుపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.4,52,565.44 కోట్లు క్షీణించి రూ.4,45,30,265.42 కోట్ల (5.30 ట్రిలియన్ డాలర్లు)కు తగ్గింది. సోమవారం కూడా భారీ నష్టాలనే అందుకున్నా.. ఆఖర్లో సూచీలు కోలుకున్నాయి. దీంతో నష్ట తీవ్రత స్వల్పంగానే ఉన్నది.

### నష్టాల్లోనే అదానీ గ్రూప్ షేర్లు

అదానీ గ్రూప్ అక్రమాల వ్యవహారంలో సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బచ్‌పై అమెరికా షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లలో అదానీ సంస్థల షేర్లు నష్టాలను ఎదుర్కొంటున్నాయి. బీఎస్ఈలో మంగళవారం కూడా 10 షేర్లలో 7 నష్టాలకే పరిమితం కావాల్సి వచ్చింది. అదానీ టోటల్ గ్యాస్ (1.94 శాతం), అదానీ గ్రీన్ ఎనర్జీ (1.38 శాతం), అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (0.70 శాతం) షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. అదానీ విల్మర్ (2.37 శాతం), అదానీ ఎంటర్‌ప్రైజెస్ (1.92 శాతం), అంబుజా సిమెంట్స్ (1.86 శాతం), అదానీ పోర్ట్స్ (1.24 శాతం), ఏసీసీ (0.54 శాతం), అదానీ పవర్ (0.20 శాతం), ఎన్డీటీవీ (0.20 శాతం) నష్టపోయాయి. సోమవారం కూడా 8 షేర్లు నష్టపోయిన సంగతి విదితమే.

# రూ.30 వేల కోట్ల టెండర్ల రద్దు.. రైల్వే శాఖ సంచలన నిర్ణయం



ఇంటర్నెట్ డెస్క్: వందేభారత్ రైళ్లను తయారు చేసేందుకు నిర్ణయించిన రూ.30 వేల కాంట్రాక్ట్‌ను రద్దు చేస్తూ భారతీయ రైల్వే సంచలన నిర్ణయం తీసుకుంది. సెమీ-హై-స్పీడ్ రైల్వే సర్వీస్ అయిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తయారీ, నిర్వహణ కోసం ఈ టెండర్‌ను పిలిచారు. ఇందుకోసం అల్‌స్టోమ్ ఇండియా 100 వందే భారత్ రైళ్ల టెండర్‌ను చేజిక్కించుకునేందుకు ముందుకు వచ్చింది. అయితే ఆ కాంట్రాక్ట్‌ని రద్దు చేసినట్టు ఆల్‌స్టోమ్ ఇండియా కూడా ధృవీకరించింది. భారతీయ రైల్వే ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ.. భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్నా తమని సంప్రదించవచ్చని తెలిపింది. వందే భారత్ రైళ్ల కోసం 2023 మే 30వ తేదీన తెరిచిన టెండర్లలో ఆల్‌స్టోమ్ కంపెనీ అత్యల్ప బిడ్డర్‌గా నిలిచింది.

### కారణమిదే..

రైల్వే శాఖ టెండర్ కమిటీ, అల్‌స్టోమ్ ఇండియా ఒక్కో రైలు తయారీ రేటుపై ఒప్పందంలో ఏకాభిప్రాయం కుదరలేదు. ఆల్‌స్టోమ్ ఇండియా ఒక్కో రైలుకు రూ.150.9 కోట్ల బిడ్డింగ్ ధర వేయగా.. ఆ మొత్తం ఎక్కువగా ఉందని భారతీయ రైల్వే గుర్తించింది. అందుకే బిడ్డింగ్ రేటును రూ.140 కోట్లకు తగ్గించాలని ఆల్‌స్టోమ్ ఇండియాను అధికారులు కోరారు. కానీ.. ఆల్‌స్టోమ్ ఇండియా రూ.140 కోట్లకు తగ్గడానికి నిరాకరించింది. చివరగా రూ.145 కోట్ల చొప్పున ఒప్పందం కుదుర్చుకోవాలని కంపెనీ భావించింది. రూ. 30 వేల కోట్ల టెండర్‌కు బిడ్లు వేయడానికి వచ్చిన కంపెనీల్లో ఆల్‌స్టోమ్ ఇండియా బిడ్ అత్యల్పం కావడం గమనార్హం.మొత్తం 100 రైళ్ల తయారీకి ఈ టెండర్ జరిగింది. ఇతర బిడ్డర్ స్టాడ్లర్ రైల్, హైదరాబాద్‌కు చెందిన మేధా సర్వో డ్రైవ్‌లతో కూడిన కన్సార్టియం ఒక్కో రైలు సెట్‌కు రూ.170 కోట్ల అత్యధిక బిడ్ వేశాయి. గతంలో 120 రైళ్లకు చేసుకున్న కాంట్రాక్ట్‌లో 200 వందే భారత్ రైళ్లకుగాను ఒక్కో ట్రైన్‌కు రూ.120 కోట్లకే బిడ్లు పూర్తయ్యాయి. అయితే కంపెనీలు తాజాగా బిడ్ ధరలు ఎక్కువగా కోట్ చేస్తుండటంతో రైల్వే శాఖ మరికొన్ని కంపెనీలకు ఆహ్వానం పలకనుంది. ఎక్కువ కంపెనీలను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామని రైల్వే శాఖ తెలిపింది. కాగా.. రైలు సెట్‌లను డెలివరీ చేసిన తర్వాత వాటిని తయారు చేసిన కంపెనీకి భారతీయ రైల్వే శాఖ తొలి విడతగా రూ. 13 వేల కోట్లు చెల్లిస్తుంది. మిగిలిన రూ.17 వేల కోట్లు కంపెనీకి 35 ఏళ్లపాటు నిర్వహణ కోసం చెల్లించాలి.

### వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అంటే...

దేశంలో మొట్టమొదటి స్వదేశీ సెమీ హైస్పీడ్ రైలే ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్. దీన్ని ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' ఆలోచన బలోపేతం అవుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' విజయ గాథకు అద్భుతమైన ఉదాహరణగా.. భారతీయ రైల్వేలు 2019లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించాయి. మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును న్యూఢిల్లీ-కాన్పూర్-అలహాబాద్-వారణాసి మార్గంలో ఫిబ్రవరి 15, 2019న నడిపారు.

# భారత్ మార్కెట్‌లో సరికొత్తగా 3 ఫోన్లు ఆవిష్కరించిన గూగుల్

సరికొత్త స్మార్ట్ ఫోన్ల కోసం ఎదురుచూస్తున్నవారికి గుడ్‌న్యూస్. గూగుల్ కంపెనీ ఇటీవల పిక్సెల్ 9, పిక్సెల్ 9 ప్రో, పిక్సెల్ 9 ప్రో ఎక్స్ఎల్ ఫోన్‌లను అధికారికంగా ఆవిష్కరించింది. ఈ మధ్యే నిర్వహించిన 'మేడ్ బై గూగుల్' ఈవెంట్‌లో భారత్ మార్కెట్‌లోకి ఈ ఫోన్లను విడుదల చేసింది.ఈ స్మార్ట్‌ఫోన్‌లు కొత్త టెన్సర్ జీ4 ఎస్‌వోసీ, టైటాన్ ఎం2 సెక్యూరిటీ చిప్ ఆధారంగా ఈ ఫోన్లు పనిచేస్తాయి. ఈ మూడు మోడల్ ఫోన్లు నీరు, ధూళి నిరోధకత ఫీచర్‌ను కలిపున్నాయి. రిఫ్రెష్ రేటింగ్ ఐపీ68గా ఉంది. ఇక ఆండ్రాయిడ్ ఓఎస్ అప్‌డేట్‌లు, సెక్యూరిటీ ప్యాచ్‌లు, పిక్సెల్ డ్రాప్‌లను ఏడేళ్లపాటు కంపెనీయే అందించనుంది.

### ధరలు ఇవే..

ఆగస్టు 22 నుంచి ఈ ఫోన్ల అమ్మకాలు మొదలుకానున్నాయి. ఫ్లిప్‌కార్ట్, క్రోమా, రిలయన్స్ డిజిటల్ రిటైల్ స్టోర్‌లలో ఈ ఫోన్ అందుబాటులో ఉంటుంది. ధర విషయానికి వస్తే.. పిక్సెల్ 9 రేటు రూ.79,999గా ఉంది. ఈ ఫోన్ స్టోరేజీ 12జీబీ ర్యామ్ం 256జీబీగా ఉంది. పియోనీ, పింగాణీ, అబ్సిడియన్, వింటర్‌గ్రీన్ రంగులలో ఈ ఫోన్ లభిస్తుంది. ఇక పిక్సెల్ 9 ప్రో ఫోన్ ధర రూ.1,09,999 ఉండగా.. 16జీబీ ర్యామ్, 256జీబీగా ఉంది. హాజెల్, పింగాణీ, రోజ్ క్వార్ట్జ్, అబ్సిడియన్ రంగులలో అందుబాటులో ఉంటుంది. ఇక పిక్సెల్ 9 ప్రో మ్యాక్ ధర రూ.1,24,999గా ఉంది. ఈ ఫోన్ స్టోరేజీ 16జీబీ ర్యామ్ ం 256జీబీగా ఉంది.

### ప్రత్యేక ఫీచర్లు ఇవే..

పిక్సెల్ 9 డిస్‌ప్లే సైజు 6.3-అంగుళాలుగా ఉంది. 120హెడ్జ్ రిఫ్రెష్ రేట్, 2,700 నిట్స్ బ్రైట్‌నెస్, టెన్సార్ జీ4 ఎస్‌వోసీ పవర్డ్, టైటాన్ ఎం2 సెక్యూరిటీ చిప్ ఆధారంగా ఈ ఫోన్ పనిచేస్తుంది. ఈ ఫోన్ బ్యాక్ కెమెరా డ్యూయల్ కెమెరా సెటప్‌తో వచ్చింది. 50-మెగాపిక్సెల్ వైడ్-యాంగిల్ కెమెరా, 48-మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ కెమెరాతో అద్భుతంగా పనిచేస్తుంది. ఇక 10.5 మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరాతో ముందువైపున ఉంది. బ్యాటరీ కెపాసిటీ 4,700 ఎంఏహెచ్, 45 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, క్యూఐ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ ఉంది.

### ప్రో, ప్రో ఎక్స్ఎల్ ప్రత్యేకతలు ఇవే..



పిక్సెల్9 ప్రో రిఫ్రెష్ రేట్ 120హెట్జ్‌గా ఉంది. బ్రైట్‌నెస్3,000 నిట్స్, డిస్‌ప్లే 6.3-అంగుళాల సూపర్ ఆక్యూ ఓఎల్ఈడీగా ఉన్నాయి. ఇక పిక్సెల్ 9 ప్రో ఎక్స్ఎల్ 6.8-అంగుళాల సూపర్ ఆక్టువా ఓఎల్ఈడీ డిస్‌ప్లేతో తయారైంది. కాగా పిక్సెల్ 9 ప్రో, పిక్సెల్ 9 ప్రో ఫోన్‌లలో ఒకే మాదిరిగా కొన్ని ఫీచర్లు ఉన్నాయి. ఈ రెండు మోడల్ ఫోన్లలో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. 50-మెగాపిక్సెల్ వైడ్ యాంగిల్ లెన్స్, 48-మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ లెన్స్‌గరిష్టంగా 30రెట్లు సూపర్ రెస్ జూమ్, 5రెట్లు ఆప్టికల్ జూమ్‌తో 48-మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ ఉన్నాయి. రెండింటికీ 42-మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా ఉంది. ఇక రెండు మోడళ్లు 8కే క్వాలిటీతో వీడియో రికార్డింగ్ కూడా చేసుకోవచ్చు.బ్యాటరీ సామర్థ్యం విషయానికి వస్తే.. పిక్సెల్ 9 ప్రో కెపాసిటీ 4,700ఎంఏహెచ్‌గా ఉంది. పిక్సెల్ ప్రో ఎక్స్ఎల్ సామర్థ్యం 5,060ఎంఏహెచ్‌గా ఉంది. ఈ రెండు ఫోన్లు 45వాట్స్ వైర్డు ఫాస్ట్ ఛార్జింగ్, క్యూఐ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ చేస్తుంది.

# దీర్ఘకాలానికి మన మార్కెట్లు భేష్

## యూనియన్ ఎంఎఫ్ సీఈఓ మధు నాయర్
## 20 నుంచి మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్

యూనియన్ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) ఈ నెల 20న కొత్త మ్యూచువల్ ఫండ్ పథకాన్ని ప్రారంభిస్తోంది. మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ పేరుతో ప్రారంభించే ఈ పథకం నిధుల్లో 60 నుంచి 85 శాతం మార్కెట్ పరిస్థితులను బట్టి ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టనున్నట్లు యూనియన్ ఎంఎఫ్ సీఈఓ మధు నాయర్ చెప్పారు. మిగతా నిధులను పెద్దగా నష్టభయం (రిస్క్) లేని బంగారం, వెండి ఈటీఎఫ్‌లు, రుణ పత్రాల్లో మదుపు చేస్తామన్నారు. ఈ పెట్టుబడి వ్యూహంతో మల్టీ అసెట్స్ అలోకేషన్ ఫండ్ ద్వారా మదుపరులు మంచి రాబడులు పొందే అవకాశం ఉంటుందన్నారు. సెప్టెంబరు 3 వరకు సబ్‌స్క్రిప్షన్స్ స్వీకరించే ఈ పథకం ద్వారా రూ.1,000 కోట్లకుపైగా సమీకరించాలని యూనియన్ ఎంఎఫ్ భావిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం యూనియన్ యాక్టివ్ మూమెంటమ్ ఫండ్ పేరుతో మరో కొత్త పథకాన్ని ప్రారంభించే యోచన ఉందన్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఇప్పటికే సెబీకి సమర్పించినట్టు చెప్పారు.పసిడి భవిష్యత్ భేష్: అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తే పసిడి ధర మరింత పెరిగే అవకాశం ఉందని నాయర్ చెప్పారు. అంతర్జాతీయ ఉద్రిక్తతలూ ఇందుకు దోహదం చేస్తాయన్నారు. వచ్చే ఐదేళ్లలో పసిడి మదుపరులకు మంచి లాభాలు పంచే అవకాశం పుష్కలంగా ఉందన్నారు. కాగా దేశీయ స్టాక్ మార్కెట్ విలువలు.. ప్రస్తుతం కొద్దిగా అతిగానే కనిపిస్తున్నట్టు నాయర్ చెప్పారు. దీర్ఘకాలానికి చూస్తే మాత్రం మన స్టాక్ మార్కెట్‌కు ఎలాంటి ఢోకా లేదన్నారు. వేగంగా పెరుగుతున్న జీడీపీ వృద్ధి రేటు, వ్యక్తిగత ఆదాయాలు ఇందుకు దోహదం చేస్తాయన్నారు. ప్రస్తుతం ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న మన దేశం వచ్చే మూడు నాలుగేళ్లలో మూడో స్థానానికి ఎదగనున్న విషయాన్ని నాయర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలుగు రాష్ట్రాలు కీలకం: తమ నిధుల సమీకరణలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలది అత్యంత కీలక పాత్ర అని నాయర్ అన్నారు. గత ఆర్థిక సంవత్సరం తెలంగాణ నుంచి సమీకరించిన నిధులు, అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 76 శాతం పెరిగినట్టు చెప్పారు. ఈ ఏడాది జూన్ నాటికి రూ.16,500 కోట్లుగా ఉన్న తమ పథకాల ఆస్తుల విలువ (ఏయూఎం) ఈ ఆర్థిక సంవత్సరం చివరికి రూ.25,000 కోట్లు అధిగమించే అవకాశం ఉందన్నారు. వృద్ధి రేటు యాభై శాతానికి పైగా ఉండే అవకాశం ఉందన్నారు.

### ఫస్ట్ క్రై లిస్టింగూ హిట్టే..

ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫస్ట్‌క్రై మాతృసంస్థ బ్రెయిన్‌బీస సొల్యూషన్స్ లిమిటెడ్ సైతం లిస్టింగ్ రోజున భారీగా లాభపడింది. ఇష్యూ ధర రూ.465తో పోలిస్తే, బీఎసఈలో కంపెనీ షేరు 34.40 శాతం ప్రీమియంతో రూ.625 వద్ద లిస్టయింది. ఒకదశలో 52 శాతం వృద్ధితో రూ.707.05 వద్దకు ఎగబాకినప్పటికీ, చివరికి 45.86 శాతం లాభంతో రూ.678.25 వద్ద ముగిసింది.

# బీటీ గ్రూప్‌లో భారతికి 24.5% వాటా

### డీల్ విలువ రూ.33,590 కోట్లు

రెండో అతిపెద్ద వాటాదారుగా కంపెనీ జూ బ్రిటన్‌కు కార్యకలాపాలు విస్తరించిన సునీల్ మిట్టల్ టెలికాం దిగ్గజం సునీల్ భారతి మిట్టల్ నాయకత్వంలోని భారతి ఎంటర్‌ప్రైజెస్ తన కార్యకలాపాలను బ్రిటన్‌కు విస్తరిస్తోంది. ఇందులో భాగంగా ఆ దేశంలో బ్రాడ్‌బ్యాండ్, మొబైల్ టెలికాం సేవలు అందించే బ్రిటిష్ టెలికాం (బీటీ) గ్రూప్‌లో 24.5 శాతం వాటాను చేజిక్కించుకుంది. ఆల్టైస్ యూకే అనే సంస్థ నుంచి భారతి గ్రూప్ ఈ వాటాను కొనుగోలు చేసింది. అయితే ఇందుకు ఎంత మొత్తం ఖర్చు చేసిందీ కంపెనీ వెల్లడించలేదు. మార్కెట్ వర్గాలు మాత్రం ఈ డీల్ విలువ ఎంత లేదన్నా 400 కోట్ల డాలర్ల (సుమారు రూ.33.590 కోట్లు) వరకు ఉంటుందని అంచనా వేస్తున్నాయి. డీల్‌లో భాగంగా బీటీ గ్రూప్ విలువను 15,000 కోట్ల డాలర్లుగా లెక్కించారు.డీల్ విజయవంతమైతే ఒక భారతీయ కంపెనీ.. విదేశాల్లో ఇంత పెద్ద మొత్తం పెట్టుబడిగా పెట్టడం ఇదే మొదటిసారి అవుతుంది. భారతి ఎంటర్‌ప్రైజెస్ తన అనుబంధ సంస్థ భారతి గ్లోబల్ ద్వారా ఈ కొనుగోలు జరిగింది. ఈ డీల్‌తో బీటీ గ్రూప్‌లో భారతి గ్రూప్ రెండో అతిపెద్ద వాటాదారుగా అవతరించనుంది. కాగా పెట్టుబడి లాభాల కోసమే బీటీ గ్రూప్‌లో వాటా కొనుగోలు చేసినట్లు భారతి ఎంటర్‌ప్రైజెస్ వెల్లడించింది.

### అరుదైన అవకాశం

'బీటీ గ్రూప్‌లో ఇంత పెద్ద వాటా కొనుగోలు చేయడం అరుదైన అవకాశం' అని సునీల్ మిట్టల్ కుమారుడు, భారతి గ్లోబల్ కంపెనీ ఎండీ శ్రవిన్ భారతి మిట్టల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక ఇన్వెస్టర్‌గా బీటీ గ్రూప్‌లో పెట్టుబడి పెట్టడానికి ఇదే సరైన సమయమని భావిస్తున్నట్టు పేర్కొన్నారు. భారతి గ్రూప్ చైర్మన్ సునీల్ మిట్టల్ కూడా ఈ కొనుగోలుపై హర్షం వ్యక్తం చేశారు. 'ఇది ఆకర్షణీయమైన దీర్ఘకాలిక పెట్టుబడి కొనుగోలు' అన్నారు. హోమ్ బ్రాడ్‌బ్యాండ్, ఫైబర్, మొబైల్, ఎంటర్‌ప్రైజెస్ ఆఫరింగ్ రంగాల్లో బీటీ గ్రూప్‌నకు

# బాలయ్య నటించిన మాస్ మసాలా మూవీ 'డాకు మహారాజ్' ఎలా ఉందంటే

## సినిమా రివ్యూ: 'డాకు మహారాజ్'

నటీనటులు: నందమూరి బాలకృష్ణబీ ప్రగ్యాజైస్వాల్, బాబీ దేవోల్, శ్రద్ధా శ్రీనాథ్, మకరంద్‌దేశ్ పాండే, చాందిని చౌదరి, ఊర్వశి రౌతేలా, సచిన్ ఖేడేకర్, హిమజ, దివి, హర్షవర్ధన్ తదితరులు. కెమెరా: విజయ్‌కార్తిక్, ఎడిటింగ్: నిరంజన్ దేవరమానే, రూబెన్ సంగీతం: ఎస్.ఎస్. థమన్ నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా నిర్మాతలు: నాగవంశీ, సాయి సౌజన్య దర్శకత్వం: కె.ఎస్.రవీంద్ర (బాబీ) మాస్ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ.. ఆయనతో సినిమా అంటే దర్శకులకు ప్రత్యేకమైన ఉత్సాహం ఉంటుంది. సినిమా ప్రకటించి, విడుదల చేసిన గ్లింప్స్‌తోనే ఈ చిత్రం ఎంత మాసీగా ఉంటుందో చూపించాడు దర్శకుడు బాబీ. బాలయ్యలో మరో యాంగిల్ చూపించే ప్రయత్నం అనిపించింది. ఆయన నటించిన ఈ చిత్రం సంక్రాంతి గిఫ్ట్‌గా ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రంతో బాలయ్య హిట్ అందుకున్నాడా? సంక్రాంతి హిట్ పరంపరను కొనసాగించాడా? సంక్రాంతి హిట్‌కు బోణీ కొట్టాడా? అన్నది చూద్దాం. చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన కృష్ణమూర్తి(సచిన్ ఖేడ్కర్)విద్యావేత్త. ఓ పెద్ద స్కూల్‌ని నడుపుతుంటాడు. తనకు పెద్ద కాఫీ ఎస్టేట్ ఉంటుంది. దాన్ని లీజుకి తీసుకున్న స్థానిక ఎమ్మెల్యే త్రిమూర్తులు (రవి కిషన్) అక్కడ వన్య మృగాలను అక్రమంగా తరలిస్తుంటాడు. త్రిమూర్తులు అరాచకాలు హద్దుమీరడంతో పోలీసులు ఆశ్రయిస్తాడు కృష్ణమూర్తి. దీంతో పగ పెంచుకున్న త్రిమూర్తులు, కృష్ణమూర్తి మనవరాలు వైష్ణవికి ప్రాణహాని తలపెట్టడానికి కిడ్నాప్ చేస్తాడు. ఈ ఆపద నుంచి గట్టెక్కించడానికి ఆ ఇంట్లో పని చేస్తున్న మకరంద్ దేశపాండే చంబల్‌లోని మోస్ట్ వాంటెడ్ మహారాజ్ (బాలకృష్ణ)కు కబురు పెడతాడు. మహారాజ్ నానాజీగా పేరు మార్చుకొని ఆ పాపకు చ రక్షణగా ఉండటానికి వస్తాడు. అసలు ఈ మహారాజ్ ఎవరు? ఆ పాపకి తనతో వున్న సంబంధం ఏమిటి? ఈ కథలో బల్వంత్ ఠాకూర్ (బాబీ డియోల్) నందిని (శ్రద్ధా శ్రీనాథ్) ఎవరు? అసలు మహారాజ్, నానాజీగా పేరు ఎందుకు మార్చుకున్నాడు.







తన శత్రువర్గం ఎవరు అన్నది తెరపైనే చూడాలి. ఆట షురూ అంటూ పక్కా మాస్ యాంగిల్‌లో ఎంట్రీ ఇచ్చారు బాలయ్య. దిగటమే ఊచ కోత. ఇలాంటి మాస్ కథలను కొత్తగా చూపించలాంటే దర్శకులకు సవాలే. బాలయ్యలో పక్కా యాక్షన్ సినిమా అంటే అన్ని సమపాళ్లల్లో ఉండాలి. ఏదీ కూడా అటు ఇటు కాకూడదు. ఎందుకంటే బాలయ్య మాస్ యాక్షన్ సినిమాలకు డిక్షనరీవాంటి నటుడు. ఆయన డిక్షనరీలో ఇలాంటి మాస్ సినిమాలెన్నో. ఆ విషయంలో దర్శకుడ బాబీ బ్యాలెన్స్‌డ్ ఉన్నారు. కథ రొటీన్ అయినా తెరకెక్కించడంలో దర్శకుడు కొత్తదనం, ఎఫర్ట్ కనిపించింది. బాలకృష్ణకు పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యే కథకు చంబల్ ప్రాంతానికి తరలించి కథకు కొత్త కలర్ పూశారు. కథా నేపథ్యం మాత్రమే కాదు. యాక్షన్ పార్ట్ మొత్తం సగటు తెలుగు, మాస్ కమర్షియల్ సినిమాకి భిన్నంగా హాలీవుడ్ స్లీక్ యాక్షన్‌ని తలపించేలా చేశారు. హీరో ఎప్పుడూ చెడు మీద పోరాటం చేసి గెలుస్తాడు. అది పరమ రొటీన్ ఫార్మెట్ అయినా స్క్రీన్ ప్లే, యాక్షన్ లో చూపించిన వైవి?ధ్యం ఈ చిత్రానికి కొత్త తరహా గ్లామర్ తీసుకొచ్చింది. కృష్ణమూర్తి కుటుంబం, పాప, ఎమ్మెల్యే త్రిమూర్తులు, అతడి తమ్ముడు ఈ మూడు పాత్రలు చుట్టూ తిరిగిన కథ కాస్త నెమ్మదిగా సాగుతాయి. నానాజీగా బాలయ్య ఎంట్రీతో సినిమా జెట్ స్పీడ్ అందుకుంటుంది. ఫస్టాఫ్ పాప ఎమోషన్‌ని ఎలివేట్ చేయడానికి చాలా సమయం తీసుకున్నారు. మరోవైపు స్పెషల్ ఆఫీసర్ స్టీఫెన్ రాజ్ (షైన్ టామ్ చాకో) డాకు గురించి చేసే అన్వేషణ డాకూ పాత్ర పై ఆసక్తిని పెంచేలా ఉంటుంది. అక్కడ ఫైట్ సీక్వెన్స్ తర్వాత వచ్చే డబిడి దిబిడి సాంగ్ రాకతో థియేటర్ దద్దరిల్లింది. దర్శకుడు చెప్పినట్లుగా ఇంటర్వెల్ హైలెట్‌గా నిలిచింది. 15 నిమిషాల ఆ సీన్ అభిమానులకు పండగే. వీరాంంవం) చీదీఖ) అసలు డాకూ మహారాజ్ అంటే ఏంటో, ఎవరో సెకెండాఫ్‌లో తెలుస్తుంది. నీటి కోసం అల్లాడుతున్న చంబల్ ప్రజల బాధ ప్రేక్షకులకు భావోద్వేగానికి కలిగిస్తుంది. ఆ సీన్‌లో సివిల్ ఇంజనీర్ సీతారామ్‌గా బాలయ్య కనిపించిన తీరు.. తనని డాకులా మార్చిన పరిస్థితులు బాలయ్య నేచర్‌కి సరిపడేలా ఉంది. అయితే ఇక్కడ బాలయ్యకు ఓవర్ హైప్ లేకుండా చాలా బ్యాలెన్స్‌గా చూపించారు. సెకండ్ హాఫ్‌లో హై అని చెప్పుకునే సన్నివేశాలు చాలానే ఉన్నాయి. కలెక్టర్ ప్యాలెస్ సీన్, విలన్ ఇంటి ముందు పోరాటఘట్టాలు, ఇసుక తుఫాన్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చే యాక్షన్ ఎపిసోడ్ ప్రత్యేకంగా నిలుస్తాయి. అయితే సెకెండాఫ్ ఎక్కువ శాతం విలన్ కథే నడుస్తుంది. సినిమాలో ఉన్న హై మోమెంట్స్ పక్కన పెడితే విలన్ సీన్స్ కాస్త బోర్ కొట్టిస్తాయి. హింసాత్మక సన్నివేశాలు ఎక్కువే ఉన్నాయి.

### నటీనటులు, సాంకేతిక నిపుణుల పని తీరు..

బాలయ్యకు ఈ తరహా పాత్రలో కొత్తేమీ కాదు. అలవోకగా చేసుకెళ్లిపోతారు. దబిడిదిడిబే అనేలా లౌడ్ వాయిప్ లేకుండా స్మూత్‌గా బాలకృష్ణ పాత్రను తీర్చిదిద్దారు. బాలయ్య మాత్రం కొత్తగా కనిపించారు. అయితే మాస్ అంశాలను ఆకట్టుకోవడం బాలయ్య బలం. దాంతో పాటు భావోద్వేగ సన్నివేశాల్లో ఆయన పిండేస్తారు. కానీ ఈ సినిమాలో అది మిస్ అయింది. నీళ్లు అడిగిందన్న పాపానికి ఓ చిన్న పిల్లను, ఆ ఊరిని తగలబెట్టిన విలన్ గ్యాంగ్ ఇంటికి వెళ్లి ఊచ కోత కోసి, నందిని పాత్రధారి శ్రద్ధాతో పలికే సంభాషణల్లో బాలయ్య తరహా ఎమోషన్స్ మిస్ అయిన భావన కలిగింది. అక్కడక్కడా బాలయ్య తరహా పవర్‌ఫుల్ డైలాగ్‌లు వదిలి ఉంటే బావుండేది. ప్రగ్యా జైస్వాల్ పాత్ర ఓకే అనిపించింది. కలెక్టర్‌గా శ్రద్ధా శ్రీనాథ్ పాత్ర మంచి ప్రాధాన్యం ఉంది. నటన పరంగా కూడా ఆకట్టుకుంది. బాబీ డియోల్ ప్రజెన్స్ ఆకట్టుకుంది. ఊర్వశి రౌతేలా కాసేపు అలరించింది. దబిడిదిబిడి పాటతో ఉర్రూతలూగించింది. మకరంద్ దేశ్ పాండే చంబల్ బ్యాక్ డ్రాప్‌కి యాప్ట్ అయ్యారు. సచిన్ ఖేడ్కర్, చాందిని చౌదరి, పాపగా నటించిన బాలనటి పాత్రలు డీసెంట్‌గా ఉన్నాయి. రవి కిషన్ పాత్ర గమ్మత్తుగా వుంటుంది. సందీప్ రాజ్ మేనరిజం, డైలాగ్ డిక్షన్ నవ్వులు పూయిస్తుంది. మిగతా ఆర్టిస్టులు పరిధి మేరకు నటించారు. బాలయ్యతో సినిమా అంటే తమన్‌కు డబుల్ ఎనర్జీ వస్తుంది. అఖండ తర్వాత మరోసారి పూనకాలు తెప్పించే ఆర్ఆర్ ఇచ్చాడు. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లో తమన్ బీజీఎం థియేటర్ అదిరిపోయేలా చేసింది. డీఓపీ విజయ్ కన్నన్ విజువల్స్ రిచ్‌గా వున్నాయి. ఎడారిలో తీసిన సన్నివేశాలు డిఫరెంట్ ఎక్సఫీరియన్స్ ఇస్తాయి.

'ఎవరైనా చదవడంలో మాస్టర్స్ చేస్తారేమో, నేను మర్డర్లు చేయడంలో మాస్టర్స్ చేశా'..

'వార్నింగ్ చచ్చే వాడు కాదు చంపేవాడు ఇవ్వాలి'.

సింహం నక్కల మీదకి వస్తే వార్ అవ్వదురా.. ఇట్స్ కాల్డ్ హంటింగ్''

# 'గేమ్ చేంజర్' మూవీ రివ్యూ

## నటీనటులు: రామ్ చరణ్, కియారా అద్వాణీ, అంజలి, ఎస్. జె. సూర్య, సముద్రఖని, శ్రీకాంత్, రాజీవ్ కనకాల, జయరామ్, నరేష్ తదితరులు




కథ: కార్తీక్ సుబ్బరాజ్ సినిమాటోగ్రఫీ: తిరు ఎడిటింగ్: సమీర్ మహ్మద్, రుబెన్ సంగీతం: ఎస్. థమన్ నిర్మాత: దిల్ రాజు, శిరీష్ స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: ఎస్. శంకర్ 'ఆర్ఆర్ఆర్' సినిమాతో రామ్ చరణ్ గ్లోబల్ రేంజ్‌కి చేరుకున్నాడు. ఆ సినిమా తర్వాత చరణ్ ఏం సినిమా చేస్తాడో అని అంతా అనుకుంటున్న సమయంలో లార్జర్ దేన్ లైఫ్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన శంకర్‌తో 'గేమ్ చేంజర్' సినిమా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అలాగే శంకర్‌కు కూడా ఇదే తొలి తెలుగు సినిమా. కాకపోతే.. ఈ సినిమా అనుకున్న తర్వాత, కొంతమేర షూటింగ్ పూర్తయిన తర్వాత శంకర్‌కు 'ఇండియన్ 2' కష్టాలు రావడంతో రెండు సినిమాలపై ఫోకస్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో వచ్చిన 'ఇండియన్ 2' సినిమా భారీ పరాజయాన్ని చవిచూడటంతో.. 'గేమ్ చేంజర్'పై హైప్ డౌన్ అవుతూ వచ్చింది. కానీ ఎప్పుడైతే చిత్ర ప్రమోషన్స్ మొదలయ్యాయో, పాటలు, ట్రైలర్ విడుదలయ్యాయో.. అప్పటి వరకు ఈ సినిమాపై ఉన్న ఒపెనియన్స్ అన్నీ మారిపోయాయి. ముఖ్యంగా ట్రైలర్ తర్వాత సినిమాపై అంచనాలు మొదలవుతూ వచ్చాయి. మరోవైపు క్యాలిక్యులేషన్ వేసుకుని మరీ సినిమాలు చేసే దిల్ రాజు.. ఫస్ట్ టైమ్ ఈ సినిమా కోసం కోట్లు పెడుతుండటం కూడా సినిమాపై క్రేజ్ ఏర్పడేలా చేసింది. ఈ మధ్య టాలీవుడ్‌లో మొదలైన ఫ్యాన్స్ వార్‌తో.. మెగాభిమానులకు ఈ సినిమా చాలా ప్రెస్టీజియస్‌గా మారింది. ఇంకా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ ఈ సినిమాపై ఎక్కడాలేని అంచనాలను పెంచేసింది. మరి ఆ అంచనాలను ఈ సినిమా అందుకుందా? బాక్సాఫీస్ దగ్గర రామ్ చరణ్ 'గేమ్ చేంజర్'గా నిలబడే కంటెంట్ ఇందులో ఉందా? అనేది రివ్యూలో తెలుసుకుందాం. సినిమా టికెట్లు

### 'గేమ్ చేంజర్' స్టోరీ లైన్:



ఉత్తర ప్రదేశ్‌లో ఐపీఎస్ అధికారిగా పనిచేస్తున్న రామ్ నందన్ (రామ్ చరణ్), తన ప్రియురాలు దీపిక (కియారా అద్వాణీ) చెప్పిన మాట కోసం ప్రయత్నించి ఐఏఎస్‌గా సెలక్ట్ అయ్యి, తన సొంత జిల్లా వైజాగ్‌కు కలెక్టర్‌గా వస్తాడు. వైజాగ్ వచ్చీ రాగానే అక్కడ ఉన్న రౌడీ షీటర్స్‌కి, రాజకీయ నాయకుల సహకారంతో దందాలు చేసే వాళ్లకి వార్నింగ్ ఇస్తాడు. ఆ వార్నింగ్‌తో మినిస్టర్ బొబ్బిలి మోపిదేవి (ఎస్.జె. సూర్య)కి, రామ్ నందన్‌కి మధ్య వార్ మొదలవుతుంది. మరోవైపు తన తండ్రి సీఎం సత్యమూర్తి (శ్రీకాంత్) సీట్ కోసం మోపిదేవి చేయని ప్రయత్నాలు ఉండవు. అలాంటి వాడికి తలనొప్పిగా మారిన రామ్ నందన్‌ని పొలిటికల్ పవర్ ఉపయోగించి మోపిదేవి ఏం చేశాడు? మోపిదేవి ప్రయత్నాలను రామ్ నందన్ ఎలా తిప్పికొట్టాడు? ఈ క్రమంలో సీఎం సత్యమూర్తి ఎలా చనిపోయాడు? ఆయన చనిపోతూ తన కొడుకుని కాదని.. రామ్ నందన్‌కి సీఎం సత్యమూర్తి బాధ్యతలను ఎందుకు అప్పగించాడు? అసలు అప్పన్న (రామ్ చరణ్), పార్వతి (అంజలి) ఎవరు? రామ్ నందన్ కథలోకి వారెలా వచ్చారు? అనేది తెలియాలంటే.. థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా చూడాల్సిందే.

### నటీనటుల, సాంకేతిక నిపుణుల పనితీరు:



యంగ్ అండ్ డైనమిక్ ఐపీఎస్, ఐఏఎస్ అధికారిగా.. కాలేజ్‌లో యాంగ్రీ మ్యాన్‌గా, ఉద్యమం కోసం పరితపించే అప్పన్నగా.. మొత్తంగా మూడు రకాల పాత్రలలో రామ్ చరణ్ ఇందులో కనిపిస్తాడు. ప్రతి పాత్రకు కూడా ఆయన ప్రాణం పెట్టేశాడు. మరీ ముఖ్యంగా అప్పన్న పాత్రకు ఓ స్పెషాలిటీ ఉంటుంది. 'రంగస్థలం'ని గుర్తు చేసే ఆ స్పెషాలిటీనే సినిమాను ఓ మలుపు తిప్పుతుంది. అప్పన్న పాత్రను తన నటనతో ఎక్కడికో తీసుకెళ్లాడు చరణ్. సెకండాఫ్‌లో తన తల్లి త్యాగం తర్వాత రామ్ చరణ్ యాక్టింగ్ అందరితో కంటతడి పెట్టిస్తుంది. యాక్షన్ సన్నివేశాలు, డ్యాన్సుల్లో తనదైన మార్క్ ప్రదర్శించిన చరణ్.. టోటల్‌గా ఫ్యాన్స్‌కి సంక్రాంతి ట్రీట్ ఇచ్చేశాడు. చరణ్ తర్వాత ఈ సినిమాకు మరో పిల్లర్ ఎస్.జె. సూర్య. 'సరిపోదా శనివారం' పాత్ర కంటిన్యూటీ అన్నట్లుగా విలనిజంలోనే నవ్వులు పూయించాడు. సీఎం సీట్ కోసం తాపత్రయపడే విధానం, అది అందినట్టే అంది చేజారిపోవడం వంటి సన్నివేశాల్లోనూ, రామ్ నందన్‌తో తలపడే సందర్భాల్లోనూ సూర్య మెచ్యూర్డ్ పెర్ఫార్మెన్స్‌తో సినిమాకు హై ఇచ్చాడు. పార్వతిగా అంజలికి చాలా మంచి పాత్ర పడింది. స్టోరీని టర్న్ చేసే పాత్ర ఆమెది. రెండు వేరియేషన్స్ ఉన్న పాత్రను అంజలి ఇందులో చేసింది. రెండింటికీ ఆమె న్యాయం చేసింది. కియారా ఫస్టాఫ్‌లో కొన్ని సన్నివేశాలకు, పాటలకు పరిమితమైంది. ఆమె కనిపించినంత సేపూ నటనతోనూ, గ్లామర్‌తోనూ కట్టిపడేసింది. శ్రీకాంత్, సముద్రఖని, రాజీవ్ కనకాల వంటి వారంతా తమ అనుభవాన్ని చాటుకున్నారు. సునీల్‌కు కాస్త ఎక్కువ స్క్రీన్ స్పేస్ దొరికింది. నరేష్, వెన్నెల కిశోర్ రెండు సీన్లకు పరిమితమయ్యారు. ఇంకా భారీ తారాగణం ఉన్నా.. ఒకటి రెండు సీన్లకే వారు పరిమితమయ్యారు. సాంకేతికంగా ఈ సినిమా హై స్టాండర్డ్స్‌లో ఉంది. పెట్టిన ప్రతి రూపాయి తెరపై కనిపిస్తుంది. ముఖ్యంగా పాటల కోసం వేసిన సెట్స్ కిక్ ఇస్తాయి. దిల్ రాజు ఖర్చు విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదనేది ప్రతి ఫ్రేమ్‌లో కనిపిస్తుంది. ప్రొడక్షన్ డిజైనింగ్, సినిమాటోగ్రఫీ, సంగీతం వేటికవే అన్నట్లుగా ఈ సినిమాకు హైలెట్‌గా నిలిచాయి. ముఖ్యంగా థమన్ తాండవమాడేశాడు. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అదిరింది. పొలిటికల్ డైలాగ్స్ బాగున్నాయి. రెండు పార్ట్‌లు తీసే స్కోప్ ఉన్నా కూడా, ఒక్క పార్ట్‌కే అందునా 2 గంటల 45 నిమిషాలకే ఈ సినిమాను పరిమితం చేశాడంటే.. ఎడిటర్ ఎంతగా డ్యూటీ చేసి ఉంటాడో అర్థం చేసుకోవచ్చు. ఇలా సాంకేతిక నిపుణులందరూ వారి ప్రతిభను కనబరిచారు. ఇక శంకర్ విషయానికి వస్తే.. కొన్నాళ్లుగా ఆయనపై ఎటువంటి వార్తలు వైరల్ అవుతున్నాయో తెలిసిందే. అయితే ఈ సినిమా తర్వాత ఆ వార్తలకు బ్రేక్ పడుతుంది. హి ఈజ్ బ్యాక్ అనేలా ఈ సినిమాతో శంకర్ నిరూపించుకున్నాడు. ఆయన దర్శకత్వ ప్రతిభ ఏంటో ఈ సినిమాతో అందరికీ మరోసారి తెలుస్తుంది.

### విశ్లేషణ:

ఈ సినిమా టైటిల్ కార్డ్స్ పడే ముందే 'ఈ సినిమాలోని పాత్రలు ఎవరినీ ఉద్దేశించినవి కావు. ఈ పాత్రలు బతికున్నా లేదా చనిపోయిన వారిని ఎవరినైనా ప్రభావితం చేసేవిగా ఉంటే అది యాదృచ్ఛికం మాత్రమే'

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710